# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 15 | గురువారం 16 -01-2025 | పేజీలు : 12 | వెల-6






## మోహన్ బాబు యూనివర్సిటి వద్ద ఉద్రిక్తత

### కొట్టుకున్న మోహన్ బాబు, మనోజ్ బౌన్సర్లు



**యూనివర్శిటీ లోపలకు వెళ్లేందుకు మనోజ్ యత్నం**

**అనుమతి లేదంటూ అడ్డుకున్న పోలీసులు**

**తాత, నానమ్మ సమాధులు చూసేందుకు తనకు ఎవరి అనుమతి కావాలంటూ మనోజ్ ప్రశ్న**

**ఆ తర్వాత మనోజ్ దంపతులను అనుమతించిన పోలీసులు**

**సమాధులకు దండం పెట్టుకుని బయటు వచ్చిన మనోజ్**




ప్రముఖ సినీ నటుడు మోహన్ బాబు ప్యామిలీ రచ్చ రోజురోజుకూ ముదురుతోంది. ఈరోజు మరోసారి యూనివర్శిటీ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. యూనివర్శిటీ వద్దకు వెళ్లేందుకు మంచు మనోజ్ యత్నించగా ఆయనను పోలీసులు అడ్డుకున్నారు.


-మిగతా2లో


## నంది పత్రిక మరియు పల్లెవెలుగు పత్రిక క్యాలెండర్‌ను

## విడుదల చేసిన ఎన్ఎండి ఫిరోజ్





**నంద్యాల ప్రతినిధి. జనవరి 15 .పల్లె వెలుగు**

నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు నంది , పల్లె వెలుగు దినపత్రిక ఎడిటర్ మహేష్ , నంద్యాల బ్యూరో నాగమణి మరియు పల్లె వెలుగు బ్యూరో శివ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో నంది దినపత్రిక మరియు పల్లె వెలుగు దినపత్రిక 2025 క్యాలెండర్ ను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి ఫిరోజ్ ఆవిష్కరించడం జరిగింది . ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేస్తూ వారి సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేస్తున్న దినపత్రికలన్నిటికీ శుభాకాంక్షలు తెలియజేశారు





## దేశంతోనూ పోరాటం చేస్తున్నామన్న రాహుల్ గాంధీ.

### భగ్గుమన్న బీజేపీ నేతలు

**రాహుల్ వ్యాఖ్యలతో కాంగ్రెస్ అసలు రూపం బయటపడిందన్న జేపీ నడ్డా**

**కాంగ్రెస్‌లో దాపరికం లేదు... చేదు నిజం బయటపడిందని వ్యాఖ్య**

**రాజ్యాంగంపై ప్రమాణం చేసిన నేత దేశంపై పోరాటం అనడం విడ్డూరమన్న నిర్మలమ్మ**




## అరవింద్ కేజ్రీవాల్ ప్రాణాలకు ముప్పు!

**ఖలిస్థానీ సానుభూతిపరులు దాడి చేసే అవకాశముందని నిఘా వర్గాల సమాచారం**

**అనుమానాస్పద వ్యక్తుల కదలికలను పరిశీలిస్తున్న ఢిల్లీ పోలీసులు**

**దేవుడిపై ఉన్న విశ్వాసమే తనను కాపాడుతుందన్న కేజ్రీవాల్**




ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాలు హెచ్చరించినట్లుగా మీడియాలో కథనాలు వస్తున్నాయి. పాక్ ఐఎస్ఐ మద్దతుతో ఖలిస్థానీ


-మిగతా2లో




## తెలంగాణలో చట్టబద్ధమైన పాలన సాగుతోంది

**తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ బీ-ఆర్ఎస్ఎస్‌గా మారిందని ఎద్దేవా**

**బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒకే వైఖరితో ఉన్నాయని విమర్శ**

**సొంత పార్టీ కార్యాలయ నిర్మాణానికి కాంగ్రెస్‌కు ఇన్నాళ్లు పట్టిందన్న సీఎం**

**తెలంగాణ బ్యూరో పల్లె వెలుగు**



తెలంగాణలో చట్టబద్ధమైన పాలన సాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం ఢిల్లీలో ఏఐసీసీ నూతన కార్యాలయం 'ఇందిరా భవన్' ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవం కోసం ఢిల్లీకి వచ్చిన రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ బీ-ఆర్ఎస్ఎస్‌గా మారిందని ఎద్దేవా చేశారు. తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ వైఖరి ఒకేరకంగా ఉన్నాయన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ కూడా ఆరెస్సెస్ అడుగుజాడల్లో నడిచేందుకు ప్రయత్నిస్తోందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్‌పై బీజేపీ ఏ ఆరోపణలు చేస్తే తెలంగాణలో కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ అవే ఆరోపణలు చేస్తోందన్నారు. బీఆర్ఎస్ నుంచి నేర్చుకోవాల్సిన అవసరం కాంగ్రెస్ పార్టీకి ఎంతమాత్రమూ లేదన్నారు. 40 ఏళ్ల రాజకీయ పార్టీ బీజేపీ, ఎన్నో ప్రాంతీయ పార్టీలు అతి తక్కువ కాలంలోనే ఢిల్లీలో సొంత కార్యాలయాలు నిర్మించుకున్నాయని, కానీ 140 ఏళ్ళ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి సొంత కార్యాలయం నిర్మించుకోవడానికి ఇన్నేళ్లు పట్టిందన్నారు. ప్రజల కోసం నిస్వార్థంగా పని చేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమే అన్నారు. బీజేపీ, ఇతర ప్రాంతీయ పార్టీల ఆర్థిక స్థితిగతులు, కాంగ్రెస్ పార్టీ ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో గుర్తించాలన్నారు.

## యడ్యూరప్ప బెయిల్ పొడిగించిన కర్ణాటక హైకోర్టు

**17 ఏళ్ల అమ్మాయిని వేధించిన ఘటనలో యడ్యూరప్పపై పోక్సో కేసు**

**ట్రయల్ కోర్టు హాజరు నుంచి యడ్యూరప్పకు హైకోర్టు మినహాయింపు**

**కేసు కొట్టివేయాలన్న పిటిషన్ పై విచారణ వాయిదా**


వివరాలు 2లో




## ఏపీ సీఎం చంద్రబాబుకు సుప్రీంలో ఊరట

**స్కిల్ డెవలప్ మెంట్ కేసులో బెయిల్ పై ఉన్న చంద్రబాబు**

**ఆ బెయిల్ రద్దు చేయాలంటూ గత ప్రభుత్వం పిటిషన్**

**వైసీపీ దాఖలు చేసిన పిటిషన్ ను కొట్టేసిన జస్టిస్ బేలా ఎం త్రివేది బెంచ్**



# కోట్లలో కూత

పండగ పందేలు జాతరను తలపించాయి. ఎక్కడికక్కడ షామియానాలు, కుర్చీలు, ఎల్ఈడీ స్క్రీన్లలో ప్రత్యక్ష ప్రసారాలు, వీటికి కామెంట్రీలు ఏర్పాటు చేసి స్టేడియం తరహాలో బరులను నిర్వహించారు.

మూడు రోజులు... వందల బరులు.... సుమారు రూ.రెండు వేల కోట్ల పందేలు! ఇందులో భోగిరోజు రూ.350 కోట్లు. సంక్రాంతి పండగ సందడిని డబుల్ చేస్తూ రెండోరోజు దాదాపు రూ. 600 కోట్లు... ఇక.. కనుమ రోజు ఏకంగా వెయ్యి కోట్లు....! ఇటు కోనసీమ నుంచి అటు రాయలసీమ వరకు సంక్రాంతి కోడి జైత్రయాత్ర ఇలా అప్రతిహతంగా సాగింది. పశ్చిమగోదావరి జిల్లాలో ఒక్క పందెమే రికార్డుస్థాయిలో రూ. 1.25 కోట్లు పలికింది.

కోడి కూత కోటి దాటింది! ఏలూరుకు చెందిన రసంగి, గుడివాడకు చెందిన నెమలి..రెండూ తలపడ్డాయి. నువ్వా నేనా అన్నట్టు తొలి రెండు రౌండ్లలో ఢీటుగా నిలబడ్డాయి. మూడో రౌండ్‌లో రసంగిని నెమలి గాయపర్చింది. గాయం లోతుగా కావడంతో అది కుప్పకూలింది. నెమలి విజేత ప్రభాకర్ రూ. 1.25 కోట్ల పందెం దక్కించుకున్నాడు. అయితే, ఓడిన రసంగి పందెంరాయుడు రత్తయ్య ఆ వెంటనే తేరుకుని రూ.రెండు కోట్ల పందేనికి సై అన్నాడు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పైబోయిన వెంకటరామయ్యతోటలో జరిగింది ఈ పందెం!

## 3 రోజుల్లో రూ.2 వేల కోట్ల పందేలు!
## ఒక్క కనుమనాడే వెయ్యి కోట్లు దాటిన పందెం
## కోనసీమ నుంచి రాయలసీమ దాకా ఒకే జోరు
## పెద్ద బరుల్లో సందడి చేసిన సంక్రాంతి కోడి
## రూ. కోట్లలో పందేలు.. భారీగా ఆఫర్లు
## విజేతలకు థార్ జీపు, యాక్టివాలు, బుల్లెట్లు
## 'పశ్చిమ'లో ఒక్క పందేనికే రూ.1.25 కోట్లు
## గోదావరి జిల్లాల్లో జబర్దస్త్ బృందాల హడావుడి

**పల్లె వెలుగు న్యూస్‌నెట్‌వర్క్):** పండగ పందేలు జాతరను తలపించాయి. ఎక్కడికక్కడ షామియానాలు, కుర్చీలు, ఎల్ఈడీ స్క్రీన్లలో ప్రత్యక్ష ప్రసారాలు, వీటికి కామెంట్రీలు ఏర్పాటు చేసి స్టేడియం తరహాలో బరులను నిర్వహించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని కాకినాడ, కోనసీమలను కలుపుకొని పందేలు రూ.500కోట్లు దాటేశాయి. బరుల్లో కోడిపందేలతో సమానంగా గుండాట భారీగా జరిగింది. ఎక్కడా పోలీసుల జాడ లేకపోవడంతో పందెంరాయుళ్లు, గుండాట వ్యాపారులు చెలరేగిపోయారు. అడ్డూఅదుపు లేకుండా రేయింబవళ్లు రెచ్చిపోయారు. మొత్తం పందేల్లో సగానికిపైగా గుండాటదే కావడం విశేషం. ప్రధానంగా కాకినాడ జిల్లాలో మూడురోజుల్లో రూ.250కోట్లకుపైగా పందేలు జరిగాయి. తూర్పుగోదావరి జిల్లాలో రూ.150కోట్లు, కోనసీమ జిల్లాలో రూ.100కోట్లుకుపైగా పందేలు, గుండాట వ్యాపారం జరిగింది. వెరసి మొత్తం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంతా కలిపి 1500కిపైగా బరుల్లో పందేలు జరిగాయి.

**గుండాట కూడా కోట్లలోనే..**

గుండాటలో కాకినాడ జిల్లాలో వ్యాపారులకు లక్షలకు లక్షలు కురిపించాయి. ఒక్కో గ్రామంలో ఏర్పాటు చేసిన బరుల వద్ద రెండు నుంచి నాలుగు వరకు గుండాట బోర్డులు ఏర్పాటు చేసి లక్షల్లో లావాదేవీలు జరిపారు. ప్రత్తిపాడు మండలంలోని ఓ



గ్రామంలో మూడురోజులకు కలిపి ఓ గుండాట నిర్వాహకుడు ఏకంగా రూ.1.20కోట్ల వ్యాపారం నిర్వహించారు. ఇందులో సదరు వ్యాపారి రూ.25లక్షలు సంపాదించాడు. మురమళ్ల, కరపలో గుండాట నిర్వాహకులు రూ.కోటికిపైగా సంపాదించారు. కాకినాడ జిల్లాలో 490వరకు బరులు ఏర్పాటవగా, రూ.250కోట్ల పందేలు జరిగాయి. ఉమ్మడి క ృషా? జిల్లాలో కోడిపందేలు, పేకాట, గుండాట జోరుగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సరిహద్దు జగ్గయ్యపేట నుంచి మచిలీపట్నం, హనుమాన్ జంక్షన్ వరకు బరులను ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లాలో సాగిన కోడి పందాల్లో రూ.400 కోట్లు చేతులు మారాయి. కొన్ని చోట్ల భోగి రోజు మందకొడిగా పందేలు సాగినప్పటికీ సంక్రాంతి, కనుమ రోజున పందేలు జోరందుకున్నాయి. ఈసారి జిల్లా వ్యాప్తంగా లెక్కకు మించి బరులు ఏర్పాటు చేశారు. దీంతో ప్రతి బరి వద్దా జనం పలచగా కనిపించారు.

**కొత్తబట్టలు.. గారెలు**

జూదరులను ఆకర్షించేందుకు నిర్వహకులు కొత్త దారుల్లో ప్రయత్నించారు. బాపట్ల జిల్లా నగరం మండలంలోని ఒక పేకాట శిబిరంలో కొత్తబట్టలు, నాటుకోడి పులుసుతో రాగిసంకటి, గారెలు ఏర్పాటుచేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఒక్కో పందెం రూ.లక్ష నుంచి రూ.7 లక్షల వరకు కొనసాగాయి. వీఐపీ బరుల్లో రూ.3 నుంచి రూ.5 లక్షలపైనే పందాలు వేశారు. ఒక్కో బరిలో రోజుకు 70 నుంచి 100కుపైగా పందేలు వేశారు. ఇందుకు తమ వంతు సహకారం అందించిన పోలీసులు, మిగిలిన శాఖల అధికారులకు కలిపి ఒక్కో బరికి రూ.లక్ష నుంచి 5 లక్షల వరకు మామూళ్లు అందాయని చెబుతున్నారు. కొన్ని బరుల్లో మహిళా యాంకర్‌లు ఆకర్షణగా నిలిస్తే, మరికొన్నిచోట్ల హిజ్రాలు న ృత్యాలతో సందడి చేశారు.

**కనిపించని పోలీసింగ్..**

హోం మంత్రి వంగలపూడి అనిత సొంత నియోజకవర్గం పాయకరావుపేట పరిధిలోని నక్కపల్లి మండలం వేంపాడు, సత్యవరం గ్రామాల్లో కోడిపందేలు నిర్వహించారు. ఈ శిబిరానికి ఎంపీ సీఎం రమేశ్ కుటుంబసమేతంగా హాజరై సందడి చేశారు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలో భుజబలపట్నంలో వేసిన అతి పెద్ద బరిని మంత్రులు కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథి, ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ తదితరులు సందర్శించారు. విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం జుత్తాడ, పులగాలిపాలెంలలో పోలీసులు దాడులు నిర్వహించి తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో పోలీసులు, మిగిలిన శాఖల అధికారులకు కలిపి ఒక్కో బరికి రూ.లక్ష నుంచి రూ. ఐదులక్షల వరకు మామూళ్లు అందాయని చెబుతున్నారు.

**'కోడిని గెలిచిన కోడి ఇది..'**

కడప జిల్లా వేములలో పోలీసులు ఐదుగురు పందెంరాయుళ్లను, నాలుగు కోడి పుంజులను స్టేషన్‌కు తరలించారు. వారినుంచి రూ.13వేలు స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకుని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ పోలీసస్టేషన్‌కు వెళ్లారు. 'అది కోళ్లను గెలిచిన కోడి' అంటూ పోలీసుల స్వాధీనంలో ఉన్నవాటిలో ఒకదానిని తీసుకెళ్లారు.

**గెలిచిన డబ్బు ఇవ్వలేదని ఆత్మహత్యాయత్నం**

తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఖండవల్లిలో కోడిపందేల శిబిరంవద్ద ఏర్పాటు చేసిన గుండాటలో రూ.200 గెలుచుకున్నప్పటికీ డబ్బులు ఇవ్వకపోవడంతో జరిగిన వివాదంతో కొమ్మిశెట్టి గంగాధర్(18) అనే యువకుడు ఆత్మహత్యకు యత్నించాడు. మోటార్‌సైకిల్ నుంచి పెట్రోలు తీసి మీద పోసుకుని నిప్పంటించుకున్నాడు. అనంతరం భయాందోళనకు గురై పక్కనే ఉన్న నీళ్ల బోదెలోకి దూకాడు. అప్పటికే శరీరంపై పలుచోట్ల గాయాలయ్యాయి. ఆయనను వెంటనే స్థానికులు తణుకు ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం అతడి ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు.



మెడలో రెండు కేజీలు తగ్గకుండా బంగారపు గొలుసు... చేతి వేళ్లకు ఎనిమిది ఉంగరాలు... ముంజేతికి పసిడి తొడిగిన పూసల దండలు.. ఒక్కమాటలో ఈయనో బంగారుబాబు! పేరు దేగల నాగేంద్ర. కాకినాడ జిల్లా కరపలోని కొరుపల్లి బరిలో పండగ మూడు రోజులు 64



పందేలు సాగగా, అందులో ఎక్కువ పందేల్లో విజేతగా నిలిచారు. మహీంద్రా థార్ జీపును గెలుచుకున్నారు.

**పారిన తెలంగాణ మద్యం**

ఏలూరు జిల్లావ్యాప్తంగా దాదాపు 80 కోట్ల రూపాయలు కోడి పందేల రూపంలోను, మరో 30 కోట్ల రూపాయలు పేకాటలోను జనం చేతులు మారాయి. ఒకటికాదు.. రెండు కాదు ఏకంగా బరులన్నింటిలోనూ ఎలాంటి బెరుకు లేకుండా పేకాట, గుండాట యథేఛగా సాగాయి. బరుల వద్ద మద్యం విక్రయాలు జోరుగా సాగాయి. తెలంగాణ సరిహద్దున ఉన్న చింతలపూడి నియోజకవర్గానికి పెద్దఎత్తున తెలంగాణవాసులు తరలివచ్చారు. వస్తూ వస్తూ తెలంగాణ మద్యం తెచ్చారు. కొంత మంది పందేల మాటున ఆ మద్యం విక్రయించారు. నూజివీడులో జరిగిన కోడి పందేలకు తెలంగాణ మాజీ ఎమ్మెల్యే మచ్చా నాగేశ్వరరావు హాజరయ్యారు.

**కుమ్మేసుకున్న పొట్టేళ్లు..**

సంక్రాంతి పండుగ అంటే ముందుగా గుర్తొచ్చేది కోడి పందేలు. రాష్ట్రవ్యాప్తంగా అనేక చోట్ల కోడి పందేలు జోరుగా సాగాయి. అయితే ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలంలో దీనికి భిన్నంగా పొట్టేలు పందేలు అందర్నీ ఆకట్టుకున్నాయి. చందర్లపాడులోని కొందరు తమ పొట్టేళ్లను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి పోటీలకు తీసుకొచ్చారు. ఆద్యంతం ఉత్కంఠగా సాగిన పోటీల్లో పొట్టేళ్లు కుమ్మేసుకున్నాయి. పోటీల అనంతర విజేతలకు బహుమతులు అందజేశారు. కోమటి అజేషకు చెందిన పొట్టేలు మొదటి బహుమతిని సొంతం చేసుకుంది.

**జల్లికట్టులో నలుగురికి గాయాలు**

జల్లికట్టులో నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం ఎ.రంగంపేటలో బుధవారం అట్టహాసంగా జల్లికట్టు నిర్వహించారు. ఈ సందఠరేగా వందకుపైగా ఎద్దులను వదిలారు. ఎద్దులకు కట్టిన బహుమతులను చేజిక్కించుకోడానికి యువత పోటీ పడగా, వారినీ, తిలకించేందుకు వచ్చిన జనాన్నీ ఎద్దులు ఢీకొనడంతో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి.

**ఆకర్షించిన ఆఫర్లు**

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం పెద అమిరం, సీసలిలో పెద్ద బరులు ఏర్పాటయ్యాయి. ఇక్కడ ముసుగు పందేలు జోరుగా సాగాయి. తాడేపల్లిగూడెంలో ఒక్కో ముసుగు పందెం రూ.27 లక్షలు కాశారు. యూనికార్న్, యాక్టివా వంటి ఆఫర్‌లు భీమవరంలో ప్రకటించారు. భీమవరం, తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన పందెం రాయుళు చెరో వాహనాన్ని దక్కించుకున్నారు. నర్సాపురం, మొగల్తూరు మండలాల్లోని హోటళ్లలో పేకాటలు జరిగాయి. జబర్దస్త్ టీమ్‌తోపాటు యాంకర్ శ్రీముఖి పండగ రెండు రోజులూ నర్సాపురంలో సందడి చేశారు. సినీ గాయకులు విచ్చేశారు. యలమంచిలిలో సంక్రాంతి సంబరాలు నిర్వహించి తొమ్మిది బంగారు నాణేలను మహిళలకు ప్రథమ బహుమతులుగా ఇచ్చారు. మహిళల కోసం ప్రత్యేకంగా గుండాట టేబుళ్లు ఏర్పాటుచేశారు. అక్కడే విందు భోజనాలు ఏర్పాటుచేశారు. సమీపంలో కోడి పందేల బరి నిర్వహించారు. ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలంలో కోడి పందేల్లో విజేతలకు బహుమతిగా 12 బైక్‌లను అందజేశారు. కాకినాడ జిల్లాలోని కరప మండలంలో ఎక్కువమంది పందెంరాయుళ్లను ఆకర్షించడానికి గిఫ్ట్‌లు ఏర్పాటు చేశారు. పందేల్లో ఎవరు ఎక్కువ గెలిస్తే వారికి రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్లను మూడురోజులపాటు అందించారు. కరపలోని కొరుపల్లి బరిలో మూడురోజుల జరిగిన 64 కోడిపందేల్లో ఎక్కువ పందేలు గెలిచిన దేగల నాగేంద్ర అనే (గోల్డ్‌మ్యాన్) వ్యక్తికి మహీంద్రా థార్ జీపును కనుమరోజు అందించారు. ఆలమూరు మండలం జొన్నాడకు చెందిన సత్తిరెడ్డి, ఆత్రేయపురం మండలం మెర్లపాలేనికి చెందిన గోవిందు, అమలాపురం రూరల్ మండలం మాగాంకు చెందిన సురేషచౌదరి బుల్లెట్ దక్కించుకున్నారు. మండపేటలో హోండా యాక్టీవా ద్విచక్రవాహనాలు ఇచ్చారు. పందేల తొలిరోజు పిఠాపురం, ప్రత్తిపాడు, జగ్గంపేట ప్రాంతాలకు చెందిన వారు రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్‌సైకిళ్లను గెలిచారు.



## మోహన్ బాబు యూనివర్సిటీ వద్ద ఉద్రిక్తత..

తన తాత, నానమ్మ సమాధులను చూసేందుకు తనకు ఎవరి అనుమతి కావాలంటూ మనోజ్ ప్రశ్నించారు. కోర్టు ఆర్డర్ నేపథ్యంలో యూనివర్శిటీ లోపలకు అనుమతి లేదని పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో మోహన్ బాబు బౌన్సర్లతో మనోజ్ బౌన్సర్లు గొడవపడ్డారు. ఇరు వర్గాల బౌన్సర్లు ఒకరినొకరు కొట్టుకున్నారు. రాళ్లు రువ్వుకున్నారు. పరిస్థితి అదుపుతప్పడంతో పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. తనకు గొడవ చేసే ఉద్దేశం లేదని... అనవసరంగా ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారని మనోజ్ ప్రశ్నించారు. లోపలకు పంపిస్తే సమాధులకు దండం పెట్టుకుని వచ్చేస్తానని చెప్పారు. ఉద్రిక్తతల మధ్యే పోలీసులు మనోజ్ ను, ఆయన భార్య మౌనికను లోపలకు పంపించారు. సమాధులకు దండం పెట్టుకున్న మనోజ్ దంపతుల యూనివర్శిటీ నుంచి బయటకు వచ్చేశారు

## అరవింద్ కేజ్రీవాల్ ప్రాణాలకు ముప్పు!

సానుభూతిపరులు ఆయనపై దాడి చేసేందుకు కుట్ర పన్నారని ఢిల్లీ పోలీసులను నిఘా వర్గాలు హెచ్చరించినట్లుగా తెలుస్తోంది. దీంతో ఢిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. భద్రతను సమీక్షించారు. అలాగే అనుమానాస్పద వ్యక్తుల కదలికలను నిశితంగా పరిశీలిస్తున్నట్లుగా తెలుస్తోంది. తన ప్రాణాలకు ముప్పు ఉందని వస్తున్న వార్తలపై కేజ్రీవాల్ స్పందించారు. దేవుడిపై తనకు ఉన్న విశ్వాసమే తన ప్రాణాలను కాపాడుతుందన్నారు.

## దేశంతోనూ పోరాటం చేస్తున్నామన్న రాహుల్ గాంధీ.

ప్రతిపక్షం బీజేపీతో మాత్రమే కాదు... దేశంతోనూ కాంగ్రెస్ పోరాటం చేస్తోందని లోక్ సభలో ప్రతిపక్ష నేత, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై కేంద్రమంత్రులు, బీజేపీ నేతలు భగ్గుమన్నారు. ప్రతిపక్షం... దేశంపై కూడా పోరాటం చేస్తోందని రాహుల్ గాంధీ చెప్పడం విడ్డూరమని, ఆయన వ్యాఖ్యలతో కాంగ్రెస్ అసలు రూపం బట్టబయలు అయిందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్రమంత్రి జేపీ నడ్డా అన్నారు. ఇక దాపరికం లేదని, కాంగ్రెస్ చేదు నిజం బయటపడిందన్నారు. ఇది దేశానికి తెలిసిన విషయమే అయినప్పటికీ రాహుల్ గాంధీ ఈ విషయాన్ని చెప్పడం అభినందనీయమన్నారు. రాహుల్ గాంధీకి, ఆయన చుట్టూ ఉన్న వారికి అర్బన్ నక్సల్స్‌తో సంబంధం ఉందనే విషయం అందరికీ తెలిసిందే అన్నారు. దేశం పరువు తీయాలని, అప్రతిష'పాలు చేయాలని వారు కోరుకుంటున్నారన్నారు. పదేపదే ఆయన చేస్తున్న పనులు ఇదే విషయాన్ని నిరూపిస్తున్నాయన్నారు. దేశాన్ని ముక్కలు చేసి విభజించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ఎంతో చేసిందని, ఇప్పుడు అదే విషయం చెప్పారన్నారు. దేశంపై ప్రతిపక్షం పోరాడుతోందని చెబుతోన్న రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకొని ఎందుకు తిరుగుతున్నారని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రశ్నించారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన ప్రతిపక్ష నేత దేశంతో పోరాడుతున్నామని చెప్పడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు

## యడ్యూరప్ప బెయిల్ పొడిగించిన కర్ణాటక హైకోర్టు

కరా?టక మాజీ సీఎం యడ్యూరప్పపై పోక్సో కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆయన బెయిల్ ను కరా?టక హైకోర్టు పొడిగించింది. అయితే తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ యడ్యూరప్ప దాఖలు చేసిన పిటిషన్ పై తదుపరి విచారణ ఈ నెల 17వ తేదీకి వాయిదా వేసింది. యడ్యూరప్పకు బెయిల్ పొడిగిస్తూ, ట్రయల్ కోర్టుకు హాజరు నుంచి మినహాయింపు ఇస్తూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది.

2024 ఫిబ్రవరిలో బెంగళూరు నివాసంలో తన 17 ఏళ్ల కూతురుని యడ్యూరప్ప వేధించారంటూ ఒక మహిళ ఫిర్యాదు చేసింది. దీంతో ఆయనపై పోక్సో కేసు నమోదయింది. ఫిర్యాదు చేసిన మహిళ గత ఏడాది మేలో ఊపిరితిత్తుల క్యాన్సర్ తో మరణించింది. కాగా యడ్యూరప్పను వెంటనే అరెస్ట్ చేసి విచారించాలని కోరుతూ బాధితురాలి సోదరుడు జూన్ లో హైకోర్టులో పిటిషన్ వేశారు.

## ఏపీ సీఎం చంద్రబాబుకు సుప్రీంలో ఊరట

స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఏపీ సీఎం చంద్రబాబుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆయన బెయిల్ రద్దు చేయాలంటూ గత ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఇప్పటికే చార్జిషీట్ దాఖలైన నేపథ్యంలో తాము కల్పించుకోలేమని పేర్కొంది. అయితే, అవసరమైన సందఠరేలో విచారణకు సహకరించాలని సీఎం చంద్రబాబు తరఫు లాయర్ కు సూచించింది. ఈమేరకు జస్టిస్ బేలా ఎం త్రివేది ఆధ్వర్యంలోని సుప్రీం బెంచ్ బుధవారం తీర్పు వెలువరించింది.

వైసీపీ హయాంలో నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబుపై స్కిల్ డెవలప్ మెంట్ కేసు నమోదు చేసి జైలుకు పంపిన విషయం తెలిసిందే. ఈ కేసులో జైలుకు వెళ్లిన చంద్రబాబుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో ఆయన జైలు నుంచి బయటకు వచ్చారు. దీనిపై వైసీపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. వైసీపీ దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు తాజాగా బుధవారం విచారించింది. ఈ కేసులో చార్జిషీట్ కూడా దాఖలైన నేపథ్యంలో బెయిల్ రద్దు పిటిషన్ ను పరిశీలించలేమని పేర్కొంది



# కోనసీమను తలపించేలాఘనముగా సంక్రాంతి వేడుకలు.





**దొర్నిపాడు (జనవరి 14 ) పల్లె వెలుగు**

–దొర్నిపాడు మండల పరిధి లో గల రామచంద్ర పురం గ్రామం లో సంక్రాంతి వేడుకల్లో భాగంగా. కోనసీమను తలపించేలా ఘనంగా సంక్రాంతి వేడుకలను. పువ్వాడ రమణయ్య అద్వర్యం సోమ మంగళవారాల్లో భోగి సంక్రాంతి వేడుకలనుమహిళలు ఘనంగా నిర్వహించారు. ఉదయం తెల్ల వారు జామున నాలుగు గంటలకు లేచి భోగి మంటలను మండించారు. ఇక్కడ గ్రామ విశేషం ఏమంటే ఎక్కడో ఇతర. రాష్ట్రాల్లో. దేశాల్లో. నివసించే ఈ. గ్రామస్తులు ఈ సంక్రాంతి పండుగకు తమ స్వ గ్రామంచేరుకొని ఘనంగా ఆత్మీయంగా ఈ పండుగని నిర్వహిస్తారు.ముక్యంగా శ్రీ రాముల విగ్రహాన్ని గ్రామ పుర విధులగుండా. ఉరే గించి స్థానిక కుంట లోసంక్రాంతి రోజు తెప్పొత్స వంకార్యక్రమం చేస్తారు. ఈ తెప్పోత్సవం ప్రధాన మైనది. నంద్యాల జిల్లాలో తెప్పోత్సవం.,జరిగే గ్రామం రామ చంద్ర పురం మాత్రమేనని చెప్పారు.

ఈ సందరరేగా గ్రామానికి చెందిన పెద్దలు మాట్లాడుతూ మా గ్రామం 1959వ సంవత్సరంలో ఏర్పాటు చేసుకున్నామన్నారు గ్రామం ఏర్పాటుకు పునాదులు వేసిన వారు తుమ్మల వెంకటేశ్వరరావు వేమూరి చెన్నయ్య పుట్టూరు వెంకటయ్య మునిపూడి ధర్మారావు లు క ృషా?జిల్లా నుండి వలస వచ్చి గ్రామాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు బత్తిని వెంకటయ్య పంతులు స్కూ లు ఏర్పాటు చేసి ప్రారంభించారన్నారు అప్పటినుండి ఇప్పటివరకు మనసబు గారు ఏర్పాటుచేసిన కుంటలో సంక్రాంతి పండుగకు తేప్పోత్సవం నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు సంక్రాంతి పండుగ వేడుకల్లో భాగంగా సరదాగా పొట్టేళ్ల పందెము గోమాతల ప్రదర్శన కత్తులు లేకుండా కోళ్ల పందేలు ముగ్గుల పోటీలు వివిధ రకాల ఆటలపోటీలను నిర్వహించి వారికి ప్రోత్సాహ బహుమతులు అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు మంగళవారం సాయంత్రం ఉత్సవ విగ్రహాల గ్రామోత్సవ కార్యక్రమాలు కోలాటాలతో నిర్వహిస్తారన్నారు గత స్మ ృతులనుపంచుకుంటూ తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకోవడానికి వివిధ ప్రాంతాలు రాష్ట్రాలు నుండి కుటుంబాలు వస్తున్నారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన వేమూరి బాలక ృష? ముద్దాడి సింగయ్య తదితర గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు



## వ్యక్తిపై కేసు నమోదు...ఎస్సై ఎస్. లక్ష్మీనారాయణ



**జూపాడుబంగ్లా జనవరి 14 పల్లె వెలుగు** మండల పరిధిలోని భాస్కరాపురం గ్రామానికి చెందిన అల్లా బకాస్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్. లక్ష్మీనారాయణ మంగళవారం తెలిపారు. భాస్కరాపురం గ్రామానికి చెందిన ఓ మహిళపై అసభ్యంగా ప్రవర్తించిన సంఘటనలో అల్లా బకాసు మహిళను చెయ్యి పట్టుకుని తన కోరికను తీర్చాలని అసభ్యంగా ప్రవర్తించడంతో ఆ మహిళా ఫిర్యాదు మేరకు అతనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్. లక్ష్మీనారాయణ తెలిపారు.

## అంబ రాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు

నంద్యాల జిల్లా. దొర్నిపాడు మండల పరిధి లోని. రామచంద్ర పురం గ్రామం లో సంక్రాంతి. సంబరాలు అంబరాన్ని అంటాయి ఇక్కడ విశేషం. ఏమంటే 1959. లో ప్రకాశం గుంటూరు జిల్లాలనుండి ఇక్కడ స్థిర పడ్డారు అప్పటి నుండి సంక్రాంతి వేడుకలు కొనసీమ వేడుకల మాదిరి చేస్తారు. ఈ వేడుకలకు ఇతర రాష్ట్రాల్లో. విదేశాల్లో స్థిర పడిన వారుకూడా వస్తారు..ప్రధానంగా తెప్పోత్సవం మహిళలకు.ముగ్గులు ఆటల పోటీలు ఉత్సహంగ పువ్వాడ రమణయ్య తమ్మినేని నరేష్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు

ఈ కార్యక్రమం లో ఎయిర్ ఫోర్స్ లెఫ్టంట్ స్కాడాన్ (రిటైర్డ)మాందడి. సింగయ్య వేమూరి చెన్నయ్యవెంకటేశ్వర్ రావ్ పువ్వాడ వెంకట రమణయ్య పాల్గొన్నారు

# సంక్రాంతి సందర్భంగాముగ్గులపోటీలు





**శ్రీశైలం జనవరి 14 పల్లె వెలుగు** మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవస్థానం (14.01.2025) మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించింది. ఆలయ దక్షిణమాడవీధిలో ఈ పోటీలు ఏర్పాటు చేయబడ్డాయి. మొత్తం 32 మంది మహిళలు ఈ పోటీలలో పాల్గొన్నారు. స్థానికులే కాకుండా నంద్యాల, మార్కాపురం నుంచి వచ్చిన భక్తులు కూడా ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలకు దేవస్థానం ఉపకార్యనిర్వహణాధికారి ఆర్. రమణమ్మ, పర్యవేక్షకులు కె. గిరిజామణి, సీనియర్ అసిస్టెంట్లు, సి. హెచ్. కోమలి, ఎన్. అనురాధ వారు న్యాయనిరే?తలుగా వ్యవహరించారు. కాగా ఈ ముగ్గులపోటీలలో శ్రీ తాతా కల్యాణి, ఎల్. దుర్గ, వేణి వరుసగా మొదటి, రెండవ, మూడవ బహుమతులు పొందారు. అదేవిధంగా బి. భ్రమరాంబ, రోజారాణి ప్రత్యేక బహుమతులు పొందారు. కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం. శ్రీనివాసరావు వారి చేతుల మీదుగా గెలుపొందిన వారికి బహుమతులు అందజేయబడ్డాయి. కాగా విజేతలకు బహుమతులు అందజేయడంతో పాటు పోటీలో పాల్గొన మహిళలందరికీ శ్రీస్వామిఅమ్మవార్ల ప్రసాదాలు, అమ్మవారి శేషవస్త్రంగా చీర, రవిక వస్త్రం, దేవస్థానం క్యాలెండరు అందజేసి సత్కరించడం జరిగింది. ఈ సందరరేగా కార్యనిర్వహణాధికారి వారు మాట్లాడుతూ మన భారతీయ సంప్రదాయంలో రంగవల్లులకు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. ముఖ్యంగా సంక్రాంతి ఆచరణలో ఈ రంగవల్లులకు మరింత ప్రాధాన్యత కల్పించబడిందన్నారు. మన పురాణాలలో పలుచోట్ల ఈ ముగ్గులు ప్రస్తావించబడ్డాయన్నారు. ముగ్గును శుభానికి, మంగళత్వానికి ప్రతీకగా భావిస్తారన్నారు. లక్ష్మీదేవికి ఆనందాన్ని కలిగించే అంశాలలో ఇంటిముంగిట రంగవల్లులను తీర్చిదిద్దడం కూడా ఒకటన్నారు. అందుకే ధర్మప్రచారంలో భాగంగా దేవస్థానం ప్రతీఏటా సంక్రాంతి బ్రహ్మోత్సవాల సందరరేగా సంక్రాంతి పర్వదినం రోజున ముగ్గుల పోటీలు నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమములో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఎం. నరసింహారెడ్డి, సంపాదకులు డా. సి. అనిల్కుమార్, ప్రజాసంబంధాల అధికారి టి. శ్రీనివాసరావు, భద్రతా విభాగం పర్యవేక్షకులు మధుసూదన్ రెడ్డి, సహాయ సంపాదకులు ఉన్నవ గణేశ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.





## కన్నుల పండుగగా తాండవమల్లేశ్వరుడి కళ్యాణమహొత్సవం



**కొత్తపల్లి: జనవరి 15 పల్లె వెలుగు** సంక్రాంతి పర్వదినంను పరుష్కరించుకొని మండల కేంద్రంలో మల్లేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ఆర్ధరాత్రి సమయంలో పురోహితులు యాదవేని లక్ష్మీనరసయ్య శర్మ ఆలయ చైర్మన్ జయమ్మ ఆధ్వర్యంలో శ్రీ పార్వతీ సమేత తాండవ మల్లేశ్వరస్వామివార్ల కళ్యాణమహొత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. పుష్య శుద్ధ బహుళ పాడ్యమి స్వామివార్లకు బిందెసేవ, గణపతి రుద్రాభిషేకం, పుణ్యాహవాచనం. అంకురార్పణ వంటి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను పల్లకిలో వేయించింప జేసి గ్రామ నలుమూలల మంగళవాయిద్యాలు నడుమ భక్తజన సందోహం మధ్య గ్రామోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవ మూర్తులను నూతన వస్త్రాలతో అలంకరించి, జీలాకర్ర బెల్లం కార్యక్రమం, మాంగళ్యధారణ నిర్వహించి వేధమంత్రోశ్చరణల నడుమ కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ తంతు కార్యక్రమాన్ని కన్నులారా చూచేందుకు మండల కేంద్రాకి చుట్టూ ప్రక్కల ఉన్న గ్రామాల ప్రజలు, భక్తులు, గ్రామప్రజలు పాల్గొనడం జరిగింది.





## సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన వసతులు

**కనిగిరి, జనవరి 15** కనిగిరి ప్రాంతంలో ఏ విద్యార్థి చదువు మధ్యంలో ఆగకుండా చూడాలన్నదే తన లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. మండల పరిధిలోని కంచర్లవార్లిపల్లి హైస్కూల్ ప్రాంగణంలో నూతనంగా హాస్టల్ నిర్మాణ పనులకు మంగళవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈసందరరేగా ఆయన మాట్లాడుతూ కనిగిరి ప్రాంతంలోని మారుమూల గ్రామాల్లోని చాలామంది పేదవర్గాల వారు విద్యకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సరైన ప్రోత్సాహంలేకపోవడంతోపాటు వారి కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడి ఉండటమే అందుకు కారణమన్నారు. ప్రతి గ్రామంలో ఏఏ కుటుంబాల్లో చిన్నారులు చదువుకు దూరంగా ఉంటున్నారో గుర్తించి వారిని బడిబాట పట్టించేలా అధికారులు మరింత చొరవ చూపాలని కోరారు. విద్యనభస్యసించటానికి ఆర్థిక ఇబ్బందులు కారణంకాకూడదనే ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేస్తున్నట్టు చెప్పారు. సంక్షేమ హాస్టళ్ళలో మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పనతో పాటు నాణ్యమైన భోజన వసతిని కల్పించి పేదవర్గాల వారిని విద్యాపరంగా ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు. కనిగిరి ప్రాంతలో హాస్టల్స్‌లో నెలకొన్న సమస్యలను త్వరతిగతిన పరిష్కరిస్తామన్నారు. హాస్టల్‌లో మెరుగైన భోజనవసతితో పాటు సౌకర్యాల కల్పనకు కావాల్సిన నిధులు సమీకరణకు ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళ్ళనున్నట్లు చెప్పారు.

# కనుమరుగవుతున్న గంగిరెద్దుల సాంప్రదాయం



## అరుదుగా కనిపిస్తున్న గంగిరెద్దుల విన్యాసాలు
## ఆదరణ లేక వలసపోతున్న కళాకారులు
## పెరుగుతున్న పట్టణ సంస్కృతి

**ఆత్మకూరు జనవరి 15 పల్లె వెలుగు** దూ..దూ బసవన్నా ఇటు రారా బసవన్నా.. అమ్మవారికి దండం బెట్టు..అయ్యగారికి దండం పెట్టు.. మన సుబ్బు గారికి దండం పెట్టూ రారా బసవన్నా.. రారా బసవన్నా.. అంటూ..' గంగిరెద్దులాట మన సంస్క ృతిలో ఓ భాగం.. సంక్రాంతి వచ్చిందంటే చాలు.. గంగిరెద్దులాటలతో పల్లెలన్నీ సందడిగా మారుతాయి. గంగిరెద్దుల సందడి.. దూ..దూ బసవన్నల విన్యాసాలతో గ్రామాలు సందడిగా మారుతున్నాయి. నేడు సరదా సరదా పాటలతో గంగిరెద్దులను ఆడించి ప్రజలను సంతోషపెట్టే మేళగాళ్లు కనుమరుగవుతున్నారు. ఒకప్పుడు దేదీప్యమానంగా వెలిగిన ఈ సాంప్రదాయం.. ప్రస్తుతం అరుదుగా దర్శనమిస్తోంది. గంగిరెద్దులను ఆడించే కుటుంబాలు ఇతర ఉపాధిని వెతుక్కోవడంతో క్రమంగా ఈ సాంప్రదాయం కనుమరుగవుతోంది. వాస్తవానికి గంగిరెద్దులాట అనేది ఒక జానపద కళారూపం. ఇది ప్రాచీనమైనది. కానీ, గంగిరెద్దులోళ్ల జీవితాలు చీకటి మయమయ్యాయి. అయితే పట్టణీకరణ గంగిరెద్దుల విన్యాసాల మీద కూడా కత్తిగట్టినట్లే అనిపిస్తుంది. పట్టణాలతో పాటు, పల్లెల్లో కూడా పెరుగుతున్న పట్టణీకరణతో గంగిరెద్దుల విన్యాసాలు మాయమవుతున్నాయి. కనుమరుగవుతున్న సాంప్రదాయాలపై

**నంది పత్రిక ప్రత్యేక కథనం..**

భారతీయ జీవన విధానంలో పశు సంపదకు ఎంతో ప్రాముఖ్యం ఉన్నది. ఆవు ను గోమాతగా భావిస్తే.. ఎద్దు.. నందీశ్వరుడిగా పూజలు అందుకొంటున్నది. ఆ పాడి పశువులే ప్రధాన పాత్రధారులయ్యే జానపద కళారూపం "గంగిరెద్దులాట. మన సంస్క ృతిలోనూ భాగమైంది. పూర్వకాలం నుంచీ మనుగడలో ఉన్న ఈ కళ..పల్లెవాసులతో పాటు పట్టణ వాసులనూ అలరిస్తున్నది. తెలుగు వారి పండుగలలో సంక్రాంతి పండుగకు ప్రాధాన్యత ఉంది. సంప్రదాయం, సంస్క ృతికి అద్దం పట్టే పండుగ సంక్రాంతి. ఆరుకాలం శ్రమించి పండించిన పంటలు చేతికందే సమయంలో ఈ పండుగ రావడంతో గ్రామీణ ప్రాంతాల్లోని రైతుల కళ్లల్లో ఆనందం వెల్లు విరుస్తుంది. గంగిరెద్దుల విన్యాసాలు సంక్రాంతికే ప్రత్యేకమని చెప్పొచ్చు. అయ్యగారికి దండం పెట్టు.. అమ్మగారికి దండం పెట్టు..అంటూ చెప్పే యజమాని సూచనలకు అనుగుణంగా తల ఊపే బసవన్నలు కొత్త వస్త్రాల అలంకరణలో ఆకట్టుకుంటాయి. ఈ సంప్రదాయం ప్రస్తుతం చాలా అరుదుగా దర్శనమిస్తోంది. వ్యవసాయానికి దన్నుగా ఉండే బసవన్నలు లేకపోవడమే నేడు ఈ పరిస్థితికి కారణమని రైతులు చెబుతున్నారు. పండుగ నెల వచ్చిందంటే బసవన్నలు గ్రామాల్లో తిరుగుతూ.. సందడి చేయడం పరిపాటి. సంక్రాంతికి కొన్ని చోట్ల ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తుంటారు. గ్రామ నడిబొడ్డున ఆటలు ఆడించి ప్రజలను ఆనం దింపజేసే వారు. ఇలాంటి గంగిరెద్దుల ఆటకు ఎంతో చరిత్ర ఉంది. ఒకప్పుడు ఉమ్మడి మెదక్ జిల్లాలో కూడా గంగిరెద్దులను ఆడించేవారు ఉండేవారు.. ప్రస్తుతం వారు కూడా కనుమరుగవుతున్నారు.. ఇప్పుడు ఒక్కడో ఒక చోట కనిపిస్తున్నారు. కోడె గిత్తలకు శిక్షణ ఇచ్చి సంక్రాంతి పండగకు ప్రత్యేక ప్రదర్శనలు చేస్తుంటారు.

**ఆకట్టుకేనే అలంకరణ..**

గంగిరెద్దుల అలంకరణ ఆకట్టుకునేలా ఉంటుంది.



ఉన్నంతలో అందంగా తీర్చిదిద్దుతారు. బట్టలను బొంతలుగా కుట్టి, వాటికి అద్దాలు పొదుగుతారు. మరింత ఆకర్షణ కోసం చెమ్కీ దండలు జతచేసి, మూపురం నుంచి తోక వరకూ కప్పుతారు. ముఖం దగ్గర రంగుల తోలు కుచ్చు, మూతికి తోలుతో కుట్టిన శిఖమారు కడుతారు. కాళ్లకు గజ్జెలు, మెడలో గంటలు కట్టి బసవన్నను అలంకరిస్తారు. వాటికి ఆడించే కళాకారులూ ప్రత్యేకంగా ముస్తాబవుతారు. నెత్తిన రంగుల తలగుడ్డ, మూతిమీద కోరమీసాలు, చెవులకు కమ్మల జోడు, పాత కోటు, చేతికి వెండి మురుగులు, పంచె ధరించి ఆకర్ష ణీయంగా కనిపిస్తారు. సన్నాయి. బూర, డోలు, చేతిలో చిన్న కంచు గంట పట్టుకొని ప్రదర్శన నిర్వహిస్తారు. ఆటతో పాటు గాత్రంతోనూ వినోదాన్ని పంచుతారు.

**ఆడిస్తూ.. ఆశీర్వదిస్తూ..**

సంక్రాంతి పర్వదినాల్లో ఇంటింటికీ తిరుగుతూ గంగిరె ద్దులను ఆడిస్తారు. తమ ఇంటికొచ్చిన గంగిరెద్దును సాక్షాత్తు నందీశ్వరుడి స్వరూపంగా భావించి ఇంటి వాళ్లు హారతి పట్టి పూజిస్తారు. "దూ..దూ బసవన్న.. రారా బసవన్నా..' అనగానే ఎద్దులు ముందుకు వస్తాయి. "అమ్మవారికి దండం పెట్టూ..అయ్యగారికి దండం పెట్టు ' అనగానే ముందరి కాలెత్తి సలాం చేస్తాయి. "అయ్యగారికి శుభం కలుగుతుందా..? తలపెట్టబోయే కార్యం సఫలమవుతుందా..?' అనగానే గంగిరెద్దులు తలాడించడాన్ని శుబ సూచికంగా, నందీశ్వరుడి దీవెనగా భావిస్తారు. గంగిరెద్దువాళ్లు కూడా ఎద్దు ముందు కాళ్లను ఛాతీమీద పెట్టుకొని ఆడిస్తారు. ఇంటిల్లిపాదినీ తమదైన శైలిలో పొగుడుతూ..ఆశీర్వచనాలు ఇస్తారు.





# 'హోరా హోరీగా అంతర్ రాష్ట్రస్థాయి పాలబండలాగుడు పోటీలు



**కొత్తపల్లి : జనవరి 15 పల్లె వెలుగు** మండల కేంద్రంలో వెలసిన శ్రీ పార్వతీ సమేత తాండవ మల్లేశ్వరస్వామి తిరువాల సందరరేగా మంగళవారం నిర్వహించిన ఆరుపల్లవిభాగం అంతర్రాష్ట్రస్థాయి పాలబండలాగుడు పోటీలు వ ృషబ జతల మధ్య "హోరాహోరీగా జరిగాయి. ఈ బండలాగుడు పోటీలను స్థానిక ఎస్ఐఐ ఎం.కేశవ ప్రారంభించి ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని సూచించారు. ఈ పోటీలు గ్రామ రైతుసోదరులు, గ్రామపెద్దలు, ఆలయకమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో తెలంగాణ రాష్ట్రం, నాగర్ కర్నూలు జిల్లా, లింగాల మండలం, రాయవరం గ్రామానికి చెందిన అక్షర రెడ్డికి చెందిన వ ృషణాలు 3961,5 అడుగులు లాగి మొదటి బహుమతి రూ.30000 కైవసం చేసుకున్నాయి. రెండవ బహుమతి రూ. 20000 కర్నూలు జిల్లా, వెల్దుర్తి మండలం, కలుగోట్ల గ్రామానికి చెందిన రమేష్ నాయుడు కు చెందిన ఎద్దులు 3300 అడుగులు లాగి కైవసం చేసుకున్నాయి. మూడవ బహుమతి గద్వాల జిల్లా, మండకల్ మండలం, అమరవాయి కి చెందిన గోవర్ధన్ వ ృషభలు 3247, 10 అడుగుల దూరం లాగి మూడవ స్థానంలో నిలిచి, మూడవ బహుమతి రూ. 15000 సొంతం చేసుకున్నాయి. అదేవిధంగా నంద్యాల జిల్లా, మిడుతూరు మండలం, మీడుతూరు గ్రామానికి చెందిన సాయి వర్ధన్ వ ృషబాలు 9069 అడుగుల దూరం పాల బండను లాగి నాల్గవ బహుమతి రూ. 10వేలు సొంతం చేసుకున్నాయి. నంద్యాల జిల్లా, జూపాడు బంగ్లా మండలం, మండ్లెం గ్రామానికి చెందిన షేక్ మహబూబ్ బాషా ఎద్దులు 2405 అడుగులు. లాగి ఐదవ బహుమతి రూ.8 వేలు గెలుపొందాయి.



నంద్యాల జిల్లా, బనగానపల్లె మండలం, రామక ృషా?పురం గ్రామానికి చెందిన కే నాగేంద్ర ఎద్దులు 2962 అడుగుల దూరం బండను లాగి ఆరవ బహుమతి రూ.5000 గెలుపొందాయి. కర్నూలు జిల్లా, ఓర్వకల్లు మండలం, బాపనపల్లి గ్రామానికి చెందిన కొప్పెర్ల జయమ్మ కు చెందిన వ ృషణాలు 1800 అడుగులు లాగి ఏడవ బహుమతిగా రూ.9000 గెలుపొందాయి. కర్నూలు జిల్లా. ఓర్వకల్లు మండలం, బాపనపల్లి గ్రామానికి చెందిన మల్లు మౌలాలికి చెందిన వ ృషబాలు 949 అడుగుల దూరం అది 8వ బహుమతి రూ. 2వేలు దక్కించుకుకోవడంతో హోరాహోరీ పోటీలు ప్రశాంతంగా ముగిశాయి.





## పేదప్రజల సంక్షేమం కోసమే సీయం సహాయ నిధి
### - నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి



**నంద్యాల ప్రతినిధి. జనవరి 15 . పల్లె వెలుగు** :పేద ప్రజల సంక్షేమం కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో తోడ్పడుతుందని నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం కల్లురులోని ఎంపీ నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా.బైరెడ్డి శబరి మాట్లాడుతూ, చాలామంది నిరుపేదలు ఆసుపత్రుల పాలై ఆర్థికంగా ఎంతో ఇబ్బంది పడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబంలో కష్టం ఎదురైతే ఆ కుటుంబానికి పెద్ద కొడుకుగా ఆదుకుంటానని మాట ఇచ్చి ఆ మాటను నిలబెట్టుకోవడం చాల సంతోష కరం అన్నారు. రుద్రవరం మండలం నరసాపురం గ్రామానికి చెందిన మహబుబ్ బి కి రూ. 41048 వేలు, కొత్తపల్లి మండలం యం. రఘురాముడు కు రూ. 91572 వేలు, పగిద్యాల సత్యనారాయణ రెడ్డి కి రూ. 8722 వేలు, రుద్రవరం టీ. గుర్రప్పకు రూ. రూ. 4,05189 లక్షలు, పాములపాడు మండలం చెలిమిళ్ల గ్రామం టీ. వెంకటరామిరెడ్డి కి రూ. 1,43502 లక్షలు, గోస్పాడు మండలం ఒంటెలగల గ్రామం గాండ్ల మనిచందు కు రూ. 800313 లక్షలు, కొత్తపల్లి మండలం గువ్వలకుంట్ల గ్రామం గంధం మహేశ్వరీ కి రూ. 1,06874 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించి బాధితులకు చెక్కులు అందించామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.

## మాజీ ఆర్మీ హవాల్దార్ దౌలత్ ఖాన్ మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

### -సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ
### -జిల్లా నాయకుడు గాలి రవిరాజ్



**నంద్యాల ప్రతినిధి. జనవరి 15 . పల్లె వెలుగు** :నంద్యాల పట్టణంలోని సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ కార్యాలయం లో గాలి రవిరాజ్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని స్థానిక ఆరవ వార్డు నందు నివాసం ఉంటున్న మాజీ సైనికులు దౌలత్ ఖాన్ తన ఇంటి పన్ను మినహాయింపు విషయంలో మున్సిపాలిటీ నందు అర్జీ ఇవ్వడం జరిగిందని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఈ అర్జీ పై చర్చించి అప్రూవ్ ఇవ్వడం కూడా జరిగిన ఈ అప్రూవ్ డాక్యుమెంట్ను ఇవ్వకుండా అధికారులు మున్సిపాలిటీ చుట్టూ తిప్పుకోవడం తో దౌలత్ ఖాన్ మున్సిపాలిటీ కార్యాలయం వెళ్లి తమ టాక్స్ మినహాయింపు డాక్యుమెంట్ను అధికారులను అడగగా వారు తిరస్కరించడం తో ఆ విషయం తట్టుకోలేక రిటైర్ ఆర్మీ జవాన్ దౌలత్ ఖాన్ అక్కడికక్కడే కుప్పకూలిపోయి మ ృతి చెందారు. దీనికి కారణమైన వారిని వెంటనే శిక్షించాలని మరియు వారి కుటుంబానికి యాభై లక్షల రూపాయల నష్టపరిహారం తో పాటు తన ఇంటికి రావాల్సిన డాక్యుమెంట్లను వెంటనే వారికి అందించవలసిందిగా వారు కోరారు. నంద్యాల మునిసిపల్ కార్యాలయం లో ఏ చిన్న పని చెయ్యాలన చేయి తడవకుండా పని చేయడం లేదు ఇలాంటి విషయాలలో నాయకులు అధికారులు పెద్దవాళ్ళను వదలిపెట్టి చిన్న వారిపై వెటు వేసి చేతులు దులుపుకోవడం ఆనవాయతీగా సాప్రధాయంగా చేస్తున్నారే తప్ప తప్పు చేసిన వారిని వెనుకేసుక రావడం వల్ల మునిసిపల్ కార్యాలయం లో అవినీతి ఎక్కువైందని దీనిపై సమగ్ర విచారణ జరిపి అలాంటి వారిని శాశ్వతంగా విధులనుండి తొలగించడం వలన అక్కడ వుండే మిగతావారికి గుణపాఠం లా ఉంటుందని వారు పై అధికారులను కోరారు.

## నా గుండె సవ్వడి రచయితకు ఘనంగా సన్మానం

### -డాక్టర్ రవి కృష్ణ

**నంద్యాల ప్రతినిధి. జనవరి 15 . పల్లె వెలుగు** :నా గుండె సవ్వడి పుస్తకం రచయిత కొప్పుల ప్రసాద్ కు ఘనంగా సన్మానం చేసినట్లు డాక్టర్ రవి క ృష? పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు నంద్యాలలోని బాల అకాడమీ స్కూల్ నందు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు ఘనంగా జరుపుకున్నారు. అందులో భాగంగా నంద్యాల ప్రముఖ రచయిత కొప్పుల ప్రసాద్ రచించిన"నా గుండె సవ్వడి" పుస్తకం పరిచయం చేసి వైద్య బ ృందము అంతా కలిసి రచయితను ఘనంగా సన్మానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సి .మధుసూదన్ ,పూర్వపు ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ జి రవిక ృష? ,సెక్రటరీ డాక్టర్ అనిల్ కుమార్, ట్రెజరర్ డాక్టర్ సురేంద్ర నాథ్ రెడ్డి , డాక్టర్ నెరవటి. వినోద్ కుమార్ మరియు వైద్య బ ృందం .బాల అకాడమీ స్కూల్ ఫౌండర్ యం.సి కొండయ్య , రవీంద్రనాథ్ పాల్గొన్నారు.



# యాగంటి క్షేత్రంలో సంక్రాంతి శోభ







**-కొండ దిగి వచ్చిన కొండంత దయగల దేవుడు**

**-మహాశివరాత్రి కళ్యాణోత్సవంకు ఆహ్వానిస్తూ పార్వేట**

**-ఆయకట్టు గ్రామాల్లో పార్వేట ఉత్సవ సంబరాలు**

**తమ ఇంటి ఆడబిడ్డకు అడగునా స్వాగతం పలికిన గ్రామస్తులు**

**బనగానపల్లె . జనవరి 15 . పల్లె వెలుగు**):ఎర్రమల కొండల పర్వతసానువుల్లో స్వయంభుగా విగ్రహరూపన వెలసి భక్తులకు కొండంత అండగా ఉంటూ భక్తులకు తన ఆశీస్సులు అందించే యాగంటి శ్రీఉమామహేశ్వరస్వామి దంపతులు తామే స్వయంగా మాఘమాసంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ తానే స్వయంగా కొండ దిగిరావడం యాగంటి క్షేత్రం లో అనాదిగా వస్తున్న సంప్రదాయం.ఎర్రమల కొండల్లో పర్వతసానువుల మధ్య వెలసి గరాలేయంలో నిత్యమూ విశేష అలంకారాలతో, అభిషేకాలతో పూజలందుకునే శ్రీ ఉమామహేశ్వరస్వామి దంపతులు మకర సంక్రాంతి రోజున ఉత్సవమూర్తుల రూపంలో బుధవారం కొండదిగి వచ్చారు. మాఘ మాసంలో మహా శివరాత్రి పండుగ రోజున జరిగే శివపార్వతుల కల్యాణం తిలకించేందుకు తమను నిత్యము ఆరాధించే పాతపాడు, మీరాపురం, సాదుకొట్టం, యాగంటిపల్లె, మాదాసుపల్లె గ్రామ ప్రజలను పెళ్లికి ఆహ్వానిస్తూ ప్రతియేటా పార్వేటగా పల్లకిలో ఆయా గ్రామాలకు వెళ్లడం శతాబ్దాలుగా సంప్రదాయంగా వస్తోంది.ఇలా తమ వివాహ వేడుకలకు ఆయకట్టు గ్రామాల ప్రజలను తమ పెళ్ళివేడుకలకు ఆహ్వానిస్తూ ఆ అదిదంపతులు స్వయంగా కొండదిగి రావడం నిజంగా ఈ ప్రాంత ప్రజల అద ృష్టం. అలాగే .గ్రామస్తులు కూడా ఉమామహేశ్వరిని తమ ఇంటి అడపడుచుగా భావిస్తూ అదిదంపతుల రాకను గ్రామోత్సవం పేరిట అత్యంత వేడుకగా జరుపుకొంటారు. మకర సంక్రాంతి రోజు వేకువజామున గరగేుడిలో స్వయంభూగా విగ్రహరూపంలో వెలసిన శ్రీ స్వామివారికి ప్రత్యేకఅభిషేకాలు, ప్రత్యేక పూజలు అనంతరం ఆలయంలోని ఉత్సవమూర్తులను విశేష అలంకరణచేసి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం ఆలయ వెలుపల ప్రత్యేకంగా సిద్ధంచేసిన పూలపల్లకిలో కొలువుంచుతారు. ఆలయ ఈవో బి చంద్రుడు, యాగంటిపల్లె ఉప సర్పంచ్ బండి మౌళీశ్వర రెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో అలయ పూజారులు మహేష్ శర్మ, చిరంజీవి శర్మ, రాఘవేంద్రశర్మలు స్వామి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. పూజలనతరం పార్వేటలో భాగంగా పల్లకిని పాతపాడు, మీరాపురం, యాగంటిపల్లె మాదాసుపల్లె, సాదుకొట్టం గ్రామాల ప్రజలు, భక్తులు మంగళవాయిద్యాలతో కొండపై నుంచి కిందకుతీసుక వచ్చి కాలినడకన మూడు కిలోమీటర్ల దూరంలోని పాతపాడు వరకు తీసుకవచ్చారు. మధ్యాహ్నం పాతపాడు చేరుకున్న ఉత్సవమూర్తులు కొలువైన పల్లకిని పాతపాడు గ్రామస్తులు ఎదురేగి స్వాగతం పలికి ,పల్లకిని తాము అందిపుచ్చుకుని భక్తుల పూజలకు గ్రామ నడిబొడ్డున ఉన్న వేదికపై ఉంచారు. అనంతరము ఉత్సవమూర్తుల పల్లకిని గ్రామ పురవీధుల్లో ఊరేగింపు చేశారు. పాతపాడులో స్వామివారి పార్వేట అనంతరం ఊరేగింపుగా బయలుదేరిన పల్లకిని గ్రామ మీరాపురం గ్రామ పొలిమేరలో గ్రామస్తులు ఆహ్వానం పలికి పల్లకిని తమ గ్రామానికి తోడ్కొని వెళతారు. మీరాపురంలో గ్రామోత్సవం అనంతరం యాగంటిపల్లె, సాదుకొట్టం, మాదాసుపల్లె,తిరిగి పాతపాడు చేరుకుంటుంది. రెండురోజుల పార్వేట ముగించుకుని స్వామివారి ఉత్సవమూర్తుల పల్లకి మళ్ళీ యాగంటి క్షేత్రానికి చేరుకోవడంతో పార్వేట కార్యక్రమం ముగుస్తుంది.





## కనుమకిందికొట్టాలలో సంతోషంగా సంక్రాంతి సంబరాలు.

### రైతు సంఘం ఆధ్వర్యంలో ముగ్గులు, కబడ్డీ, ఆటల పోటీలు నిర్వహణ.



**బేతంచెర్ల జనవరి 14( పల్లె వెలుగు** సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని, జనవరి 14 వ తేది మంగళ వారం మండలంలోని కనుమకింది కొట్టాల గ్రామమునందు మహిళలతో ముగ్గుల పోటీలు,బాల బాలికలతో వీల్ చైర్ ఆటల పోటీలు మరియు యువకులతో కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ పోటీలకు ఎపి.రైతు సంఘం నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రాజశేఖర్ హాజరయ్యారు. జిల్లా కార్యదర్శి ఎ. రాజశేఖర్ మాట్లాడుతూ రైతాంగ,మహిళల, యువకుల, ప్రజల సమస్యలపై క్లుప్తంగా మాట్లాడారు. అనంతరం లాంచనంగా పోటీలను ప్రారంభించారు.ముగ్గుల పోటీలలో ఫస్ట్ ప్రైజ్ గౌరి, సెకండ్ ప్రైజ్ దుర్గా,థర్డ్ ప్రైజ్ రాధ,4వ ప్రైజ్ విజయ లక్ష్మి,5వ ప్రైజ్ ఇందు లు గెలుపొందారు ముగ్గుల పోటీలలో గెలుపొందిన.ఈ 5 గురు మహిళలకు, బేతంచెర్ల రైతు సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో బహుమతులు అందజేయడం జరిగింది.ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలకు,కనుమకింది కొట్టాల గ్రామ సర్పంచ్ పార్వతమ్మ ఆమె భర్త మల్లయ్యలు 116 రూపాయలు అందజేశారు.వీల్ కుర్చీల ఆటల పోటీలో బాలికల విభాగంలో మొదటి బహుమతి లక్ష్మి,రెండవ బహుమతి, వాణి, మూడవ బహుమతి వెంకటరేవతిలు సాధించారు. మరియు బాలుర వీల్ చైర్ ఆటల పోటీలలో మొదటి ప్రైజ్ సుబ్రహ్మణ్యం,రెండవ ప్రైజ్ గోపాల్ సాధించారు.అలాగే గ్రామంలోని యువకులు రెండు జట్లుగా కబడ్డి ఆడాలని నిర? యించుకున్నారు.రెఫ్రిగా జి. మహేష్ వ్యవహారించారు.సునీల్ కబడ్డీ జట్టు ఫస్ట్ ప్రైజ్ ను గెలుకుకుంది. మద్దులేటీ కబడ్డి జట్టు రెండవ స్థానంలో నిలిచింది.ఎపి.రైతు సంఘం బేతంచెర్ల మండల కమిటిటి వారు పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను, ఈ పోటీలకు హసంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని, జనవరి 14 వ తేది మంగళ వారం సంక్రాంతి పండుగ నాడు,ఎపి రైతు సంఘం బేతంచెర్ల మండల కమిటి ఆధ్వర్యంలో,బేతంచెర్ల మండలంలోని కనుమకింది కొట్టాల గ్రామమునందు మహిళలతో ముగ్గుల పోటీలు,బాల బాలికలతో వీల్ చైర్ ఆటల పోటీలు, మరియు యువకులతో కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ పోటీలకు ఎపి.రైతు సంఘం నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిఎ. రాజశేఖర్ హాజర్రై,రైతాంగ,మహిళల, యువకుల, ప్రజల సమస్యలపై క్లుప్తంగా మాట్లాడి, లాంచనంగా పోటీలను ప్రారంభించారు. ముగ్గుల ఈపోటీలలో ఫస్ట్ ప్రైజ్ గౌరి, సెకండ్ ప్రైజ్ దుర్గా,థర్డ్ ప్రైజ్ రాధ, 4 వప్రైజ్ విజయ లక్ష్మి,5వ ప్రైజ్ ఇందు గెలుపొందారు ముగ్గుల పోటీలలో గెలుపొందిన .వీరికి రైతు బేతంచెర్ల మండల రైతుసంఘం ఆధ్వర్యంలో బహుమతులు అందజేశయడం జరిగింది.ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలకు,కనుమకింది కొట్టాల సర్పంచ్ పార్వతమ్మ ఆమె భర్త మల్లయయ్య 116 రూపాయలు అందజేశారు.వీల్ కుర్చీల ఆటల పోటీలో బాలికల విభాగంలో మొదటి బహుమతి లక్ష్మి,రెండవ బహుమతి, వాణి, మూడవ బహుమతి వెంకటరేవతి సాధించారు మరియు బాలుర వీల్ చైర్ ఆటల పోటీలలో మొదటి ప్రైజ్ సుబ్రహ్మణ్యం, రెండవ ప్రైజ్ గోపాల్ సాధించారు.అలాగే గ్రామంలోని యువకులు రెండు జట్లుగా కబడ్డి ఆడాలని నిర? యించుకున్నారు.సునీల్ కబడ్డీ జట్టు ఫస్ట్ ప్రైజ్ ను గెలుకుకుంది మద్దులేటీ కబడ్డి జట్టు రెండవ స్థానంలో నిలిచింది.ఎపి రైతు సంఘం బేతంచెర్ల మండల కమిటిటి వారు పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను, పోటీలకు హాజరైన ఎపి రైతు జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బరాయుడు,మండల కార్యదర్శి పి.రామమోహన్, మహిళా రైతు సంఘం నాయకురాళ్లు టి.పద్మావతి,పి. ఆదిలక్ష్మమ్మ,మరియు జి.నారాయణమ్మ,జి.నాగేశ్వర రావు పార్వతమ్మ,మల్లయ్య జి.మహేష్,జె.మద్దులేటీ గ్రామ పెద్దలు కలిసి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమావలలో గ్రామ ప్రజలు అధిక పాల్గొన్నారు. గ్రామ ప్రజలు సంతోశాన్ని వ్యక్తం చేస్తూ,బేతంచెర్లమండల రైతు సంఘాన్ని అభినందించారు. ఈ కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేసిన గ్రామ ప్రజలందరికీ, రైతు సంఘం ధన్యవాదములు తెలియ జేసినది. అలాగే భోగి పండుగనాడు, సంఘం రాష్ట్ర కమిటి సభ్యురాలు టి.పద్మావతి ఆధ్వర్యంలో గోర్లగుట్టలో ఘనంగా కట్టె చెక్కల కోలాటం నిర్వహించడం జరిగింది.రైతు సంఘం నాయకులు వి. సుబ్బరాయుడు, పి. రామ మోహన్ పెద్ద ఎత్తున ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.







## సంక్రాంతి సందర్భంగా ముగ్గులు పోటీలు నిర్వహించిన సిపిఐ ఏపీ మహిళా సమాఖ్య







**పల్లె వెలుగు జనవరి 15** నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో శ్రీరామ నగర్ కాలనీలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ఆర్గనైజ్ కార్యదర్శి షమీం బేగం మహిళా సమైక్య మండల కార్యదర్శి అమ ృత రెడ్డి హాజరై మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ ముగ్గుల పోటీలకు మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు తమ నైపుణ్యతను ప్రదర్శించి రకరకాల రంగులతో ముగ్గుల వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు డోన్. డి.ఎస్.పి శ్రీనివాసులు సతీమణి గవర్నమెంట్ లెక్చరర్ అయినా శ్రీమతి.సౌజన్య మేడం మరియు రూరల్ సీఐ రాకేష్ సార్ సతీమణి శ్రీమతి.మాధవి హాజరైనారు.

**ఈ సందరరేగా సౌజన్య మాట్లాడుతూ**

భోగ భాగ్యాలనుచ్చే భోగి. సరదా నిచ్చే సంక్రాంతి కమ్మని కనుమ. కొత్త సంవత్సరం కొత్త వెలుగుల నిలచాలని మహిళలు . రైతులకు ప్రతి ఒక్కరు కోరుకుంటారు సంస్కృతి సంప్రదాయాలకు సంక్రాంతి పండుగ ప్రతిబింబమని చెప్పారు. మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించడం అభినందనీయం అన్నారు. మహిళలు ఈ ముగ్గుల పోటీల కార్యక్రమంలో పాల్గొన్న వారు అందరూ విజేతలే అని ఆమె అభినందించారు. మాధవి మాట్లాడుతూ మహిళా సమాఖ్య ఆధ్వరంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారని మహిళలు ఇలాంటి అన్ని రంగాలలో ఆసక్తికరంగా పాల్గొనాలని ఆమె అన్నారు. భోగిమంటలు పాడి పంటలు అలంకారాలు విశేషంగా ఆకర్షించాయి 40మంది చిన్నారులు యువతి మహిళల ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి షమీం బేగం మాట్లాడుతూ

ముగ్గుల పోటీలో పాల్గొన్న వారందరికీ శారీస్ 40 మందికి ఏర్పాటు చేశాం ముగ్గుల పోటీలకు వచ్చిన వారందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ కులాలకు మతాలకు అతీతంగా మహిళలు ఒక చైతన్య వంతులుగా మెలగాలని ఆమె అన్నారు. ఈ ముగ్గులను పరిశీలించడానికి వచ్చిన న్యాయ నిర?యతలు ముఖ్య అతిథులుగా విచ్చేసిన సౌజన్య, మాధవి చేతుల మీదుగా మొదటి బహుమతి ఐదు తులాల వెండి అందుకున్న కె. కావ్య.రెండవ బహుమతి గ్రైండర్ను అందుకున్న. బి అనిత మూడవ బహుమతి కిచెన్ సెట్టు అందుకున్న నవీన చీరహాట్ బాక్స్ అందుకున్న స్వప్న మిగతా వారందరికీ చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు 16వ వార్డు కౌన్సిలర్ పి సుంకయ్య మండల కార్యదర్శి బి నారాయణ పట్టణ కార్యదర్శి మోటా రాముడు పట్టణ సహాయ కార్యదర్శి ఎన్ కె రామ్మోహన్ మండల ఉపాధ్యక్షురాలు జే మాధవి సూర్య పద్మ మండల కార్యదర్శి అమ ృత రెడ్డి, పట్టణ కార్యదర్శి షరీన్, మండల సహాయ అధ్యక్షురాలు షబానా, కోశాధికారి మాధవి లత, సూర్య పద్మావతి, మెహబూదా, రుక్సానా బేగం, సునీత, నీలావతి, లక్ష్మీదేవి, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి మనోజ్,సిద్దు, శ్రీను పాల్గొన్నారు.

# గోరుమాను కొండలో చెన్న కేశవ స్వామి ఊరేగింపు.








**బేతంచెర్ల జనవరి 15 పల్లె వెలుగు**

బేతంచెర్ల మండలం గోరుమాను కొండ గ్రామము లో వెలసి ఉన్న ప్రజల ఆరాధ్య దైవం, శ్రీ చెన్న కేశవ స్వామిని, బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణంలతో, భక్తబ ృందముతో,భాజా భజంత్రిలతో, భక్తి శ్ర ద్దలతో, సాంస్క ృతిక కార్యక్రమాలతోశ్రీ చెన్నకేశవ స్వామి వారిని,గొర్మానుకొండ గ్రామ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో, గ్రామ పెద్దల సహాయ సహకారములతో, భారీ జన సందోహం నడుమ,గొప్ప ఊరేగింపు కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. భక్తులు శ్రీస్వామి వారికి కాయ కర్పూరహారతులు సమర్పించుకున్నారు. జన సందోహము నడుమ గ్రామ వీధుల గుండా శ్రీ చెన్న కేశవ స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# చారిత్రక ప్రాశస్తి కల్గిన గ్రామం రాంపురం



## నేటికీ పూజలందుకుంటున్న శ్రీరాముడు ప్రతిష్టించిన శివలింగం -సంక్రాంతి కనుమ రోజు రెడ్డి సోదరుల నేతృత్వంలో రథోత్సవం


**మంత్రాలయం జనవరి15 పల్లె వెలుగు** మంత్రాలయం మండల పరిధిలోని రాంపురం చారిత్రక ప్రశస్తి కల్గిన గ్రామం. త్రేతాయుగంలో సీతాన్వేషణలో శ్రీరాముడు అప్పటి దండకారణ్య ప్రాంతమైన తుంగభద్ర నదీతీరంలో వస్తూ ఓ గ్రామానికి చేరుకున్నారు. అక్కడి సమీపంలోని తుంగభద్ర నదీతీరంలో పరమేశ్వరుని పూజ చేయడానికి సంకల్పించినట్లు తెలుస్తోంది. నది ఒడ్డున శిలింగాన్ని ప్రతిష్టించి పూజలు చేశారని పురాణాలు పేర్కొంటున్నాయి. అలా శ్రీరామ చంద్రుడు ప్రతిష్టించి పూజలు చేసిన శివలింగం శ్రీరామలింగేశ్వరుడుగా వాసిగాంచింది. రాముడు నడయాడిన ఈగ్రామం కాలక్రమేణా రామాపురం అన్న పేరున స్థిరపడింది. అనంతరం రామాపురం రాంపురంగా రూపాంతరం చెందిందని రాంపురంలోని వయోవ ృద్ధులు పేర్కొంటున్నారు.

**చారిత్రక విశిష్టత:–**

రాంపురం గ్రామ వయోవ ృద్ధుల కథనాల మేరకు... రెడ్డి సోదరుల పూర్వీకులు వెంకమ్మ హయాంలో వీరికి పశుసంపద అధికంగా ఉండేదట. ఆ పశువులలో ఒక ఆవు పాలు సరిగా ఇవ్వడం లేదని వెంకమ్మ పశువుల కాపరిని మందలించింది. దీంతో మరుసటి రోజున పశువులు మేపడానికి వెళ్లిన పశువుల కాపరి పాలివ్వని ఆవునే గమనించడం మొదలు పెట్టాడు.

సాయంసమయంలో గడ్డ మేస్తున్న సదరు ఆవు ఉన్నట్టుండి మందనుంచి జారుకోవడం గమనించిన పశువుల కాపరి దాన్నే అనుసరిస్తూ వెళ్ళడం జరిగింది. అడవిలో ఒకచోట ఒక పుట్టపై ఆవు నిలబడి పాలధారలను పుట్టలోకి కురిస్తుండటం చూసిన పశువుల కాపరి ఆశ్చర్యచకితుడై జరిగిన విషయాన్ని యజమానురాలు వెంకమ్మకు వివరించాడు. ఇది విన్న వెంకమ్మ తన బంధువైన శివరామిరెడ్డితో కలిసి అడవిలోని పుట్టు సమీపానికి చేరుకొని పుట్టను తవ్వించారు. పుట్టనుంచి శివలింగం బయటపడింది. పుట్టను తవ్వుతున్నపుడు గుణపం దెబ్బతాకడంతో శివలింగం నొక్కుపడింది. ఆ నొక్కు ఇప్పటికీ లింగంపై కనిపిస్తోంది. అలా పుట్టనుంచి దొరికిన శివలింగానికి ఆలయం నిర్మించి పూజలు చేయడం ప్రారంభించారు. అలా అనువంశికంగా వస్తున్న ఆచారాన్ని వెంకమ్మ కుటుంబ సభ్యులైన రాంపురం రెడ్డిసోదరులు కొనసాగిస్తూ వస్తున్నారు. శ్రీరామలింగేశ్వరస్వామి రథోత్సవాన్ని సంక్రాంతి మరుసటి రోజు కనుమ(కరి) పండుగనాడు నిర్వహించడం ఆచారంగా వస్తోంది. కన్నుల పండుగలా శ్రీరామలింగేశ్వరస్వామి రథోత్సవం:

ఇప్పటికే ఆలయ నిర్వాహకులు శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో దేవతారాధన గోపుర కలశ విసర్జించి తర్వాత మంగళ కార్యక్రమం నిర్వహించి కలశ ప్రతిష్టించి అన్న సంతర్పన చేయడం జరిగింది. దేవతా మూర్తుల ఊరేగింపు నిర్వహించి తుంగాతీరంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సంక్రాంతి రోజును పురష్కరించుకొని పుష్యకాల ముహూర్తంలో ఆదిదంపతులైన పార్వతీపరమేశ్వరులకు వేద పండితులు వేదమంత్రోచ్చారణ నడుమ మాంగళ్య ధారణ



నిర్వహించారు. పార్వతీపరమేశ్వరులకు వేద పండితులు వేదమంత్రోచ్చారణ నడుమ మాంగళ్య ధారణ నిర్వహించ బడింది. కనుమ పండుగ సందఠరేగా రాంపురం రెడ్డి సోదరుల నేత ృత్వంలో సాయంత్రం మద్య అభిమానుల కోలాహలం మద్య మంగళ వాయిద్యాల నడుమ మహారథోత్సవం వైభవంగా జరుగింది. రథోత్సవంలో పలువురు రాజకీయ ప్రముఖులు, నాయకులు రెడ్డి సోదరుల అభిమానులు పాల్గొన్నారు. మంత్రాలయం నియోజకవర్గ పరిధిలోని పలుగ్రామాల నుంచి రెడ్డి సోదరుల అభిమానులు తండోపతండాలుగా రాంపురంకు వస్తుండటంతో ఆగ్రామం కిటకిటలాడింది



## కనుమపండుగ సందర్బంగా అంబాపురంలో బాల బాలికలకు ఆటల పోటీలు.



**బేతంచెర్ల జనవరి 15 పల్లె వెలుగు** బేతంచెర్ల మండలం అంబాపురం గ్రామంలో సంక్రాంతి కనుమ పండుగ సందఠరేగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి పి రామమోహన్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది .ఈ పోటీలలో బాలురు, బాలికలు, పాల్గొన్నారు. బాల బాలికలకు మ్యూజికల్ చైర్స్ ఆట, తాడు లాగుట, బాలురకు గోన సంచులతో జంపింగ్ ఆట, తాడులాగడం, మ్యూజికల్ చైర్స్మొదలగు ఆటలను నిర్వహించారు ఈ ఆటల గెలుపొందిన బాలికలు పి. పుష్పలతిక, సాయి దీక్షిత, జయశ్రీమరియు బాలురు శ్రీహరి, పుల్లెం మేఘనాథ్, గౌతమ్, భాను ప్రకాష్, పవన్ తేజ, జయకుమార్, పోటీలలో గెలుపొందారు గెలుపొందిన వీరికి ఎపి.రైతు సంఘం నాయకులు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్ ,ఎల్ల క ృష?, శ్రీ స్వాతి, ఆదిలక్ష్మి, రాముడు, గుమ్మ బాలమద్ది అంబాపురం గ్రామ ప్రజలు సంతోషం తో పాల్గొన్నారు.



## ఫసల్ బీమా ప్రీమియం చెల్లింపుకు 16వ తేది గడువు..

**పంట బీమా తప్పనిసరి..**

**ఏఓ పవన్ కుమార్..**



**వెలుగోడు జనవరి 15 పల్లె వెలుగు** వెలుగోడు మండలం రబిలో సాగుచేసిన వరి పంటకు ఫసల్ బీమా యోజన చెల్లింపుకు ఈనెల 16వ తేదీ వరకు గడువు పొడిగించారు అని వెలుగోడు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. వారు మాట్లాడుతూ మండలంలో 3500 ఎకరాల్లో సాగుచేసిన వరి పంటకు తప్పనిసరిగా భీమా ప్రీమియం చెల్లించి రైతులందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని పంట బీమా లబ్ధి పొందాలని ఏవో పవన్ కోరారు.

## సంక్రాంతి సందర్భంగా న్యూఢిల్లీలోని ఆంధ్రాభవన్ లో దేవస్థాన ప్రసాదాల విక్రయకేంద్రం



**శ్రీశైలం జనవరి 15 పల్లె వెలుగు** న్యూఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవనములో రెండు రోజులపాటు సంక్రాంతి వేడుకలు జరిపించ బడుతున్నాయి. జనవరి 13 మరియు 14వ తేదీలలో రెండు రోజులపాటు ఈ వేడుకలను ఆంధ్రప్రదేశ్ భవన్ నిర్వహిస్తున్నది. సంక్రాంతి వేడుకలను పురస్కరించుకుని రాష్ట్రదేవదాయశాఖ వారి సూచనల మేరకు ఆంధ్రాభవన్ నందు ఈ దేవస్థాన ప్రసాదాల విక్రయకేంద్రం ఏర్పాటు చేయబడింది. సందర్శకుల సౌకర్యార్థం ఏర్పాటు చేయబడిన ఈ విక్రయకేంద్రంలో లడ్డు ప్రసాదాలు, శ్రీస్వామివారి దివ్యపరిమళ విభూతి, శ్రీచక్ర పూజాకుంకుమ మరియు కైలాసకంకణాలు భక్తులకు అందుబాటులో ఉంచబడ్డాయి. అదేవిధంగా దేవస్థానం ప్రచురించిన వివిధ రకాల క్యాలెండర్లు మరియు డైరీలు, శ్రీశైలప్రభ మాసపత్రికలు కూడా ఈ విక్రయకేంద్రంలో విక్రయించబడుతున్నాయి. రెండురోజులపాటు నిర్వహించబడే ఈ విక్రయకేంద్ర నిర్వహణకు శ్రీశైలం నుంచి ప్రత్యేకంగా సిబ్బంది ఢిల్లీ వెళ్ళడం జరిగింది.

## అంబ రాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు

నంద్యాల జిల్లా. దొర్నిపాడు మండల పరిధి లోని. రామచంద్ర పురం గ్రామం లో సంక్రాంతి. సంబరాలు అంబరాన్ని అంటాయి ఇక్కడ విశేషం. ఏమంటే 1959. లో ప్రకాశం గుంటూరు జిల్లాలనుండి ఇక్కడ స్థిర పడ్డారు అప్పటి నుండి సంక్రాంతి వేడుకలు కొనసీమ వేడుకల మాదిరి చేస్తారు. ఈ వేడుకలకు ఇతర రాష్ట్రాల్లో. విదేశాల్లో స్థిర పడిన వారుకూడా వస్తారు..ప్రధానంగా తెప్పోత్సవం మహిళలకు.ముగ్గులు ఆటల పోటీలు ఉత్సహంగ పువ్వాడ రమణయ్య తమ్మినేని నరేష్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు

## గ్రామీణ క్రీడలు సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తాయి.

**ఎమ్మెల్యే గిత్త జయసూర్య.**

**టిడిపి నేత మండ్రా శివానంద రెడ్డి.**



**నందికొట్కూరు జనవరి 15 పల్లె వెలుగు** గ్రామీణ ప్రాంతాలలో పండుగ ల వేళ నిర్వహించే వివిధ రకాలైన పోటీ పందాలు మరియు క్రీడలు ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, నంద్యాల టీడీపీ పార్లమెంటు ఇంచార్జ్ ఇంచార్జ మండ్రా శివానంద రెడ్డి లు అన్నారు. బుధవారం పగిడ్యాల మండల పరిధిలోని ప్రాతకోట గ్రామం లో శ్రీ కాశి విశ్వేశ్వర నాధ తిరుణాల తెరు ఊరేగింపు మహొూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల టిడిపి పార్లమెంట్ ఇంచార్జ్ మండ్రా శివానందరెడ్డి లు హాజరయ్యారు. ఈ సందఠరేగా టిడిపి మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ నాగ శేషు లు మరియు ఆలయ కమిటీ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో వారికి ఘనంగా స్వాతం పలికారు. ఎమ్మెల్యే గిత్త జయసూర్య మరియు టిడిపి నేత మండ్రా శివానందరెడ్డిలు ఆలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం క్రీడా మైదానంలో కబడ్డీ క్రీడాకారులను వారు పరిచయం చేసుకున్నారు. ఈ సందఠరేగా ఎమ్మెల్యే క్రీడాకారులను ఉత్తేజ పరుచుటకు క్రీడాకారులతో పోటీపడి కబడ్డీ ఆడారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడా పోటీల్లో క్రీడాకారులు సమయసూార్తితో వ్యవహరించి క్రీడా సూార్తి చాటాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని ఆయన క్రీడాకారులకు సూచించారు. గెలుపోవటం వలన సమానంగా స్వీకరించి క్రీడల్లో మెరుగుగా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, మరియు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## దేశ పోరాటం తెలుగు దినపత్రిక క్యాలెండర్లను ఆవిష్కరణ.

**పాములపాడు జనవరి 15 పల్లె వెలుగు** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో దేశ పోరాటం తెలుగు దినపత్రిక–2025 క్యాలెండర్లను సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు, గ్రామ నాయకులతో కలిసి ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందఠరేగా అంతర్జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి. నాగేశ్వరావు మాట్లాడుతూ దేశ పోరాటం తెలుగు దినపత్రిక మంచి వార్త కథనాలతో, అందరి అభివ ృద్ధికి తోడ్పడుతూ చిరుకాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకోవడం చాలా మంచి విషయం అన్నారు. దేశ స్వాతంత్రానికి పూర్వం నుండి నేటి వరకు మారుమూల గ్రామీణ ప్రాంతాలలో జరిగిన సంఘటనలు మొదలుకొని దేశ, జాతీయ అంతర్జాతీయ వార్తలు అందించడంలో వార్తాపత్రికలది కీలకపాత్ర అన్నారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధులకు వార్తాపత్రికలు ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. ఒక వ్యక్తి గొప్ప వ్యక్తి, మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలంటే వార్తాపత్రికలదే కీలకపాత్ర అన్నారు. ఈరోజు ఈ దినపత్రిక క్యాలెండర్లు మారుమూల ప్రాంతమైన వేంపెంట గ్రామంలో తమ తోటి స్నేహితులతో, నాయకులతో, పత్రికా విలేకరులతో, ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరణ చేయడం చాలా సంతోషించదగిన విషయం అన్నారు. ఈ క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో వేంపెంట గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి. రామసుబ్బమ్మ, మాజీ ఉపసర్పంచ్ బోనపల్లె సత్యరాజు, సాగునీటి సంఘం డిసి–వైస్ ప్రెసిడెంట్ ఆల్రౌడ్, ఎంపిటిసి– బోనాల నాగలక్ష్మమ్మ, నాయకులు బోనాల భాస్కర్, పి.నాగేశ్వర్ నాయక్, యు.అలీ భాష, ఎన్. చిన్నస్వామి ఆచారి, సి.వేమారెడ్డి, ఎన్.రత్నాకర్, కే.బాలక ృష? ఆచారి, ఎన్.స్వాములు, వై.రాముడు, డి. రమేష్ రెడ్డి, బి.రాజేష్, ఎం. రాధాక ృష?, బి.వినయ్, డి.ప్రసన్న, ఎన్.యువరాజ్, జి.మణిరాజ్, ఎన్. మధుసూదన్ గౌడ్, ఎస్.వేమారెడ్డి, బి.నాగరాజు, ఎం.శ్రీనివాసులు, మద్దూరు ప్రసాద్, ఎం.చెన్నయ్య, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, దేశ పోరాటం తెలుగు దినపత్రిక బ్యూరో చీఫ్–ఎస్.షరాద్దీవ్ అలి, పాములపాడు మండల విలేఖరి – ఎం.వెంకట రమేష్, ప్రజాసంఘాల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రతి ఇంట్లో సిరులు నిండాలి..!




## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప, చీఫ్ బ్యూరో జనవరి 14 : పల్లె వెలుగు** ప్రతి గుమ్మంలో సంక్రాంతి లక్ష్మీ కొలువై.. ప్రతి కుటుంబంలో సంతోషాల సిరులను నింపి.. భోగభాగ్యాలను ప్రసాదించాలని.. జిల్లా కలెక్టర్ డి.. శ్రీధర్ చెరుకూరి ఆకాంక్షించారు. మూడు రోజుల సంక్రాంతి వేడుకల్లో భాగంగా.. మంగళవారం మకర సంక్రాంతి సందర్బంగా.. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి కుటుంబ సభ్యులతో కలిసి మకర సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్నారు. హరిదాసుల సందళ్ళతో బంగ్లాలోకి వచ్చిన గంగిరెద్దుకు.. జిల్లా కలెక్టర్ దంపతులు పసుపు కుంకుమలు, నూతన వస్త్రాలు సమర్పించి సంప్రదాయబద్ధంగా పూజలు చేసి.. గంగిరెద్దుల యజమానికి సంక్రాంతి కానుకలు అందజేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... "సంక్రాంతి పండుగ మన సాంస్క ృతిక సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ. వ్యవసాయానికి ప్రాధాన్యతనిచ్చే ఈ పండుగలో గంగిరెద్దులు, వాటి యజమానులు కూడ కీలక పాత్ర పోషిస్తున్నారు. వారిని గౌరవించడం మనందరి బాధ్యత." అని అన్నారు. వ్యవసాయాధారిత జీవనం సాగించే తెలుగు రాష్ట్రాలలో సంక్రాంతి పండుగకు ప్రత్యేకత ఉందని, కొత్త పంటలు చేతికందిన రైతులు, ఇంటినిండా ధాన్య సిరుల సంపదల మధ్య ఆనందంగా జరుపుకునే పండుగే ఈ సంక్రాంతి అన్నారు. సనాతన సంప్రదాయాలను గుర్తుకు తెచ్చి, అల్లుళ్ళు, బంధుమిత్రులతో సరదాగా చేసుకునే పండుగే సంక్రాంతి అన్నారు. ఈ ఏడాది ప్రక ృతి అన్నివిధాలా కరుణించి.. జిల్లాలో సమ ృద్ధిగా వర్షాలు కురిసి.. సిరుల పంటలు పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు




# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి.

## జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

**కడప చీఫ్ బ్యూరో జనవరి,15 పల్లె వెలుగు** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 18వ తేదీన జిల్లా పర్యటనకు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు సన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు.

బుధవారం మైదుకూరు నందు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు వచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లపై మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పర్యటించారు.

ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 18న మైదుకూరు కు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. స్వఛ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మైదుకూరు పట్టణ ప్రాంతంలో పర్యటించనున్నారని అన్నారు. ఈ సందరరేగా అన్ని కార్యాలయాలు, కార్యాలయ ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.

అందుకు సంబంధించి ఆయా జిల్లా అధికారులు నివేదికలను తయారుచేయాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, విజయవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు.

తొలుత మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ లతో కలిసి సభా వేదిక ప్రాంగణం, హెలిపాడ్, డంపు యార్డ్ లను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పర్యతించి అధికారులకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహానంది క్షేత్రంలో సాంప్రదాయాలు ఉట్టిపడేలా సంక్రాంతి సంబరాలు




**మహానంది,జనవరి 15 పల్లె వెలుగు** సాంప్రదాయాలు ఉట్టిపడేలా సంక్రాంతి సంబరాలను మహానంది క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు.మకర సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని శ్రీ కామేశ్వరీ సహిత మహానందీశ్వర స్వామివార్లకు పీఠార్చనలు,సంక్రమణఅభిషేకం,ఖడ్గమాలార్చన చేసి ఉత్సవర్లకు తిరుమంజన సేవ,పుణ్యాహ జల సంప్రోక్షణ కార్యక్రమాలు వేదపండితులు రవిశంకర్ అవధాని,నాగేశ్వర శర్మ,హనుమంతు శర్మ, ఆంజనేయ శర్మ,శాంతారామ్ బట్,ఆలయ ప్రధాన అర్చకులు అర్జున్ శర్మ,పరిచారకులు శరబయ్య,ధర్మతేజ,మహేష్,జనార్ధన్, వేదమంత్రోత్సరణ మధ్య వైభవంగా నిర్వహించారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సంస్క ృతి సంప్రదాయాలను ప్రోత్సహించే విధంగా మహానంది క్షేత్రంలో హరిదాసు కీర్తనలు,గంగిరెద్దుల ఆటా పాటలతో భక్తులకు చక్కటి పండుగ వాతావరణాన్ని ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి ఏర్పాటు చేశారు.క్షేత్రంలో ఈ ద ృశ్యాలను చూసిన భక్తులు,గ్రామస్తులు రానురాను సాంప్రదాయాలు కనుమరుగ అవుతున్న తరుణంలో సంస్క ృతి సంప్రదాయాలను తెలిసే విధంగా చక్కటి హరిదాసు కీర్తనలు,గంగిరెద్దు ఆటపాటలతో సాంప్రదాయాలను గుర్తుచేసిన ఆలయ అధికారులకు భక్తులు ధన్యవాదాలు తెలిపారు.సాంప్రదాయాలు కనుమరుగవుతున ప్రస్తుత కాలంలో మహానంది క్షేత్రంలో ఈ సాంప్రదాయాలను ఏర్పాటు చేయడంతో హైదరాబాద్, బెంగుళూరు, పలు నగరాలకు చెందిన భక్తులు తమ చిన్నారులకు చూపించి సెల్ ఫోన్లలో బందించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్ ఆర్ ఎస్ శ్రీనివాసులు,నాగభూషణం, నాగమల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## హైకోర్టు జడ్జిని కలిసిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నాగరాజు



**నందికొట్కూరు జనవరి15, పల్లె వెలుగు :** నంద్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు లింగాల నాగరాజు హైకోర్టు జడ్జి హరినాథ్ రెడ్డి ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సంక్రాంతి సందరరేగా హైకోర్టు జడ్జి హరినాథ్ రెడ్డి తూర్పు ప్రాతకోట గ్రామానికి వచ్చారు. ఆయనను కాశీ విశ్వేశ్వర నందీశ్వర స్వామి ఆలయం వద్ద నంద్యాల జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు లింగాల నాగరాజు, సిపిఐ నంద్యాల జిల్లా నాయకులు రమేష్ బాబు లు మర్యాద ప్రభావం కలిశారు. ఈ సందరరేగా ఆయనకు నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## సంక్రాంతి పండుగ సందరరేగా పోటాపోటీగా పరుగు పందెం పోటీలు



**మహానంది జనవరి 15 పల్లె వెలుగు** మహానంది మండలంలో కనుమ,సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని పరుగు పందెం పోటీలు నిర్వహించారు.పొటా పోటీగా జరిగిన పరుగు పందెం పోటీల్లో పలు యువకులు గెలుపొందారు. మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలో నిర్వహించిన పరుగు పందెం పోటీల్లో బ్యాంకు సుబ్బయ్య మనవడు సంపతి బాలు అనే యువకుడు గెలుపొందారు.గెలుపొందిన యువకుడిని గ్రామ పొలిమేర రెడ్డి జయశేఖర్ రెడ్డి,గ్రామ పెద్దలు,టీడీపీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు సత్కరించారు.మహానందిలో నిర్వహించిన పోటీల్లో కార్తీక్, బుక్కాపురం గ్రామంలో,బండ్ల అనిల్ కుమార్, బొల్లవరంలో లక్క వెంకటేష్ ,మసీదుపురం గ్రామంలో చెన్నప్ప గారి మహేంద్ర విజేతగా నిలిచారు.మరియు మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన పోటీల్లో పలు యువకులు గెలుపొందారు.గెలుపొందిన వారిని గ్రామ పెద్దలు సత్కరించారు.

## తిమ్మాపురం గ్రామంలో వైభవంగా కనుమ పండుగ వేడుకలు



**మహానంది జనవరి 15 పల్లె వెలుగు** మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలో వైభవంగా కనుమ పండుగ వేడుకలు నిర్వహించారు. గ్రామ పులిమేర రెడ్డి జయశేఖర్ రెడ్డి,గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు ఆర్.రఘు కుమార్ శర్మ అశ్వ వాహనంపై శ్రీ సీతా సమేత కోదండ రామ లక్ష్మణ స్వామివార్ల ఉత్సవమూర్తులకు కొలువుదీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజలు అనంతరం వైభవంగా స్వామివార్ల పార్వేట ఉత్సవం వైభవంగా నిర్వహించారు.అనంతరం పరుగు పందెం పోటీలను ప్రారంభించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం గ్రామంలో కనుల పండువగా గ్రామోత్సవం నిర్వహించారు.



# అంగరంగ వైభవంగా ఎమ్మిగనూరు శ్రీ నీలకంఠశ్వర్ స్వామి మహా రధోత్సవం





## భారీ ఎత్తున తరలి వచ్చి మొక్కులు తీర్చుకున్న భక్తులు


## ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు లో అంగరంగ వైభవంగా ఎమ్మిగనూరు శ్రీ నీలకంఠశ్వర్ స్వామి మహా రధోత్సవం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వివిధ రాష్ట్రాల నుండి అనేక భక్తులు తరలి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి గారు, మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి గారు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి గారు, తెలుగు యువత మంత్రాలయం నియోజకవర్గం అధ్యక్షులు బాపురం సుదీర్ రెడ్డి గారు, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి గారు పాల్గొన్నారు అనంతరం పాలకుర్తి తిక్కారెడ్డి గారు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు వారికి ఆలయ పూజారులు ప్రత్యేక స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదం అందజేసి శాలువా పూలమాల తో సన్మానించి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో తెలుగు రైతు జిల్లా కార్యదర్శి యల్లారెడ్డి, బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు మాధవరం అమర్నాథ్ రెడ్డి, తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి,కోసిగి తెలుగు యువత నాయకులు రవితేజ శెట్టి,మండల అధ్యక్షులు నాడిగేని మహాదేవ,పంపాపతి,ఆర్,టి, యస్ కన్వీనర్ ధశరది రాముడు,పెద్ద కడుబూరు తెలుగు యువత నీలకంఠ రెడ్డి,సాయి, చిన్న భూంపల్లి నరసింహులు, పల్లేపాడు చంద్ర, వట్టేప్ప గారి నరసింహులు, రామక ృష?,ఐ టిడిపి నియోజకవర్గ అధ్యక్షులు సల్మాన్ రాజు,బెళగల్ ప్రభాకర్ రెడ్డి,ఈడిగ భీమయ్య గౌడ్, మబ్బు ఆంజనేయ,జాలవాడి ముని, హనుమంతు,కంబళదిన్ని శ్రీనివాస్,మురవణి యోహాను,లారిల రంగన్న,హనుమపురం పెద్దయ్య,సాతునూరు ఉలిగయ్య, చింతకుంట అంపయ్య, తుంబిగనూరు భీమయ్య, జుమ్మలదిన్ని రాగయ్య, యస్ సి సెల్ జిల్లా కార్యదర్శి యోబు, బోగ్గుల నరసన్న,యం పి టి సి సభ్యులు రాజు,బుజ్జీ, ప్రకాష్,ఆనంద్ రాజు,ఐ టిడిపి టీం బసలదోడ్డి క్రిషా?,దుద్ది నాగేష్ ,దాదా ఉసేని,సుదా, సందీప్ ,తదితరులు పాల్గొన్నారు

# ఆరు శతాబ్దాల నుండే శ్రీ లక్ష్మీనరసింహస్వామి పారువేట సంస్కృతి ప్రారంభం..

## ప్రధాన అర్చకులు వేణుగోపాలస్వామి






**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 15 పల్లె వెలుగు** అహోబిల శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఫార్వేట సంస్క ృతి ఈనాటిది కాదని సుమారు 650 సంవత్సరాల నుండి ఈ ఆచారం కొనసాగుతున్నదని అహోబిలం దేవస్థానం ప్రధాన అర్చకులు కీడాంబి వేణుగోపాల్ స్వామి తెలిపారు. బుధవారం సాయంత్రం దిగువ అహోబిలంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ 1398 వ సంవత్సరంలో కాకతీయ ప్రభువైన శ్రీ ప్రతాపరద్ర మహారాజు రుద్రవరం ప్రాంతానికి వేటకై రావడం జరిగిందన్నారు. ఆయన తమ ఆచారం ప్రకారం ప్రతినిత్యం ఒక బంగారు శివలింగాన్ని తయారుచేసి బ్రాహ్మణులకు దానం ఇచ్చిన తర్వాతనే భోజనం చేసే ఆచారం ఉందన్నారు.

అహోబిలం ప్రాంతంలో వేటకు వచ్చిన ప్రతాపరుద్ర చక్రవర్తికి ఈ ప్రాంతంలో కంసాలి వారు ఎన్ని మార్లు శివలింగాన్ని తయారు చేసినప్పటికీ శివలింగం తయారు కాకపోవడంతో రాజు మధ్యాహ్నం భోజనం చేయకుండానే కలత నిద్రలోకి జారుకున్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారు ప్రతాపరుద్రునికి కలలో సాక్షాత్కరించి శివుడి నైనా... విషు?వు నైనా అంతా తానేనని నీవు వేటకు వచ్చిన ప్రాంతం అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి మయమని తెలిపారు. అంతలో ఉలిక్కిపడి నిద్రలేచిన ప్రతాపరుద్ర మహారాజు వెంటనే తమ మంత్రి, ఆస్థాన విధ్వంసులను పిలిచి తనకు వచ్చిన కళను వారికి వివరించి అప్పటికప్పుడు బంగారు శ్రీ మాలోల నరసింహస్వామి వారి విగ్రహాన్ని తయారు చేయించి అప్పటి పీఠాధిపతికి దానిని దానంగా ఇవ్వడం జరిగిందన్నారు. అప్పటినుండి ఈనాటి వరకు ఆ విగ్రహం అహోబిలంలో పూజలు అందుకుంటున్నదని తెలిపారు. అహోబిల క్షేత్రం దర్శనం సర్వపాపహరణం అని ప్రధానార్చకులు వేణుగోపాల్ స్వామి వివరించారు. ఈనాటి పారువేట ఉత్సవంలో శ్రీ స్వామి వారు 33 గ్రామాలకు వెళ్లి తన వివాహానికి ప్రజలు ఆహ్వానించడం దశాబ్దాల కాలంగా ఆనవాయితీగా వస్తున్నదని తెలిపారు.

# మహానంది క్షేత్రంలో కనుమ సందర్భంగా గోపూజ వేడుకలు





## వైభవంగా కోదండరాముల పార్వేట ఉత్సవం

## ఆకట్టుకున్న చిన్నారుల కోలాటం ప్రదర్శన

**మహానంది జనవరి 15 పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో గోపూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.బుధవారం కనుమ పండుగ సందర్రేగా ఆలయ గోశాల వద్ద ఈఓ ఎన్.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు రవిశంకర్ అవధాని,నాగేశ్వర శర్మ, హనుమంతు శర్మ లు లోక కళ్యాణార్థమై గోవులకు ఆవాహనాది ఉపచారములు, శ ృంగ పూజ, అదాంగ పూజలను ఘనంగా నిర్వహించారు.గోవులకు గుమ్మడి ,దాన్యమును ఆహారంగా అందించారు.ఈ సందరరేగా వేద పండితులు రవిశంకర్ అవధాని మాట్లాడుతూ గోమాతను పూజిస్తే సకల దేవతలను ఆరాధించినట్లేనని తెలిపారు.సాయంత్రం మహానంది క్షేత్రంలో ఘనంగా పారువేట ఉత్సవం నిర్వహించారు.శ్రీ సీతా సమేత కోదండ రామ లక్ష్మణ స్వామివార్లను హనుమద్వాహనంపై కొలువుదీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామోత్సవంగా మహానంది లోని అటవీ పర్యావరణ పరిజ్ఞాన కేంద్రం వద్ద ఉత్సవమూర్తులను ఆస్థానంగావించి,పండితులు,అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ ప్రజలు వందలాదిగా వచ్చి స్వామి వారికి పూజలు చేసుకున్నారు.అనంతరం నిర్వహించిన ముగ్గులు పోటిల్లో గెలిచిన చిన్నారులకు ఆలయ ఈవో ఎన్ శ్రీనివాసరెడ్డి బహుమతులు అందజేశారు.అనంతరం గ్రామంలోని యువకులకు పరుగు పందెం పోటీలు నిర్వహించారు.గ్రామోత్సవం వెంట మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామానికి చెందిన చిన్నారుల కోలాటం ప్రదర్శన ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో వై.మధు,పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి,నాగమల్లయ్య, పరిచారకులు శరబయ్య,తదితరులు పాల్గొన్నారు.






# విద్యుత్ షాక్ తో పాడిగేదే మృతి



**మహానంది,జనవరి15 పల్లె వెలుగు** మహానంది మండల పరిధిలోని గాజులపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు కు చెందిన పాడి గేదే విద్యుత్ షాక్ తో మ ృతి చెందినట్లు బుధవారం గ్రామస్తులు తెలిపారు.పొలంలో మేత మీసేందుకు వెళ్లిన సమయంలో ప్రమాద వశాత్తు విద్యుత్ ప్రమాదానికి గురైనట్లు తెలిపారు. గేదె విలువ దాదాపు 80 వేలు వుంటుందని తెలిపారు.ప్రభుత్వం బాదితున్ని ఆడుకోవాలని కోరారు.





# డ్రోన్ కెమెరా ద్వారా అసాంఘిక కార్యకలాపాలపై నిఘా

**మహానంది జనవరి 15 పల్లె వెలుగు**

నంద్యాల జిల్లా ఎస్పీ అది రాజు సింగ్ రాణా ఆదేశాల మేరకు డ్రోన్ కెమెరా ద్వారా అసాంఘిక కార్యకలాపాలపై నిఘా నిర్వహించినట్లు మహానంది ఎస్ ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి తెలిపారు.బుధవారం మండలంలోని గాజులపల్లె, బసాపురం,తిమ్మాపురం,అబ్బీపురం తదితర గ్రామాల్లోని ప్రాంతాల్లో డ్రోన్ కెమెరా ద్వారా బహిరంగ ప్రదేశాలు,అరటి తోటల్లో పరిశీలించమన్నారు.సంక్రాంతి పర్వదిన సందరరేగా గ్రామాల్లో మరియు పరిసర ప్రాంతాల్లో పేకాట,కోడి పందాలు,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం తదితర వాటితో పాటు అసాంఘిక కార్యకలాపాలు నిరోధించడానికి డ్రోన్ కెమెరా ద్వారా నిఘా ముమ్మరం చేశామన్నారు.అనుమానిత ప్రదేశాలలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు డ్రోన్ కెమెరా ఎగరవేసి పర్యవేక్షించడం జరిగిందన్నారు.గాజులపల్లె ప్రాంతంలో బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న



ఇద్దరు వ్యక్తులను గుర్తించి చట్టపరంగా చర్యలు చేపట్టామని తెలిపారు.మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందివ్వాలన్నారు.సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కత్తి కట్టిన కోడి

**పల్లెల్లో జోరుగా కోడి పందేలు**

**పోలీసుల కంట పండకుండా శివారునున్న తోటల్లో నిర్వహణ**

**పెద్ద మొత్తంలో చేతులు మారిన నగదు**



కోడి పందేలకు ఎటువంటి అనుమతులు లేవన్న పోలీసులు హెచ్చరికలను నిర్వాహకులు పట్టించుకోవడం లేదు. సంక్రాంతి పండుగ సందరరేగా పలు మండలాల్లో జోరుగా కోడిపందేలు నిర్వహిస్తున్నారు. పోలీసుల కంట పండకుండా, ఒకవేళ పోలీసులు దాడి చేస్తే సులువుగా తప్పించుకోవడానికి వీలుగా గ్రామాల శివారుల్లోని తోటలు, ఖాళీ స్థలాలను కోడి పందేల నిర్వహణకు ఎంచుకున్నారు. మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు, మళ్లీ బుధవారం ఉదయం నుంచి కోడి పందేలు పెద్ద ఎత్తున జరుపుతున్నారు. కొన్నిచోట్ల కోడిపుంజుల కాళ్లకు కత్తులు కట్టి, మరికొన్నిచోట్ల కత్తులు కట్టకుండా (డింకీ) పందేలు నిర్వహిస్తున్నారు. అనకాపల్లి, కశింకోట, చోడవరం, పాయకరావుపేట, నర్సీపట్నం, నక్కపల్లి, ఎస్.రాయవరం, కోటవురట్ల, ఎలమంచిలి, మునగపాక మండలాల్లోని పలు గ్రామాల్లో కోడిపందేలు జరిగాయి. ఈ సందరరేగా పెద్ద ఎత్తున సొమ్ము చేతులు మారుతున్నది.

కాగా అనకాపల్లి మండలం సుందరయ్యపేట, సీతానగరం, వేటజంగాలపాలెం, కశింకోట మండలం ఏనుగుతుని, చెరకాం, సోమవరం, ఏఎస్‌పేట, అడ్డాం గ్రామాల్లోని మామిడి, సరుగుడు తోటల్లో నిర్వహించిన కోడి పందేలకు స్థానికులతోపాటు చుట్టుపక్కల గ్రామాలు, అనకాపల్లి పట్టణం నుంచి పలువురు వచ్చారు. ఎక్కువచోట్ల కోడిపుంజులకు కత్తులు కట్టి బరిలోకి దించారు. బుధవారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం వరకు పందేలు నిర్వహించారు. ఒక్కో పర్యాయం రూ.2 వేల నుంచి రూ.20 వేల వరకు పందేలు కాశారు. ఇదిలావుండగా నక్కపల్లి మండలం వేంపాడులో ఏర్పాటు చేసిన కోడిపందేల(డింకీ) శిబిరాన్ని అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ కుటుంబ సమేతంగా సందర్శించి సందడి చేశారు.

# ఘనంగా సంక్రాంతి

**మూడు రోజులపాటు ఉత్సాహంగా జరుపుకున్న ప్రజలు**

**కనుమ రోజు బోసిపోయిన అనకాపల్లి పట్టణం**

**గ్రామాల్లో తీర్థాలు ప్రారంభం**

తెలుగువారి అతిముఖ్యమైన పండుగల్లో ఒకటైన సంక్రాంతిని జిల్లా వ్యాప్తంగా మూడు రోజులపాటు ఘనంగా జరుపుకున్నారు. సంస్క ృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా పండుగ సాగింది. భోగి రోజున పలు గ్రామాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించి ఉత్తమ ముగ్గులకు బహుమతులు అందజేశారు. సంక్రాంతి రోజులన కోలాటాలు, భజనలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇంకా ఎడ్ల బండ్ల పరుగు పోటీలు, గుర్రపు పందేలు నిర్వహించారు. చాటుమాటుగా కోడిపందేలు, పేకాట వంటివి జరిగాయి. వివిధ కారణాల వల్ల వేరే ప్రాంతాలకు వలస వెళ్లిన వారు.. కుటుంబాలతో సహా సొంతూళ్లకు వచ్చి సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు. పలు గ్రామాల్లో తీర్థమహోత్సవాలు, పరస ప్రారంభమయ్యాయి. అనకాపల్లి పట్టణంలోని పలు ప్రాంతాలు.. బుధవారం కర్ఫ్యూ విధించినట్టు నిర్మానుష్యంగా మారాయి. కనుమ రోజున కూడా ప్రభుత్వం సెలవు ప్రకటించడం, గ్రామాల నుంచి వలస వచ్చి అనకాపల్లిలో నివసిస్తున్న పలువురు సొంతూళ్లకు వెళ్లడంతో పట్టణం బోసిపోయింది. సంక్రాంతి పండుగ సందరరేగా మంగళవారం సాయంత్రం వరకు దుకాణాలు, రహదారులు, మార్కెట్లు రద్దీగా వున్నాయి. ప్రజలు సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు. బుధవారం కనుమ సందరరేగా దుకాణాలను మూసివేయడంతో వాణిజ్య ప్రాంతం బోసిపోయింది. నిత్యం రద్దీగా ఉండే నెహ్రూచౌక్, చిననాలుగురోడ్ల జంక్షన్, మెయిన్‌రోడ్డు, డీసీఎంఎస్ కార్యాలయం రోడ్డు, పూల్‌బాగ్‌రోడ్డు, పూడిమడకరోడ్డు, రింగురోడ్డుల్లో జనసంచారం బాగా తగ్గిపోయింది

## ద్వారపూడి ఆలయంలో పోటెత్తిన అయ్యప్ప భక్తులు

మండపేట మండ లం ద్వారపూడి ఆయ్యప్పస్వామి ఆలయంలో మంగళవారం మకర జ్యోతి దర్శనంతో భక్తులు పుల కించారు. ఆలయ ట్రస్టీ ఎస్ఎల్ కనకరాజు గురుస్వామి సారధ్యం లో దీన్ని జరిపారు. తొలుత స్వామివారికి సంబంధించిన నగల పెట్టేను గోదావరి ఫణి భూషన్‌స్వామి శిరస్సున ధరించి గురుస్వామి స్వగ ృహం నుంచి స్వామివారి ఆలయానికి నగల పెట్టేతో ఉరేగింపు జరిపారు. ఉదయం గణపతిహెూమం, స్వాముల ఇరు ముడులు, స్వామివారికి అభిషేకా ల అనంత రం సాయంత్రం మకరజ్యోతి దర్శనం జరిగింది. మండపేట ఆలమూరు రోడ్డులో వున్న మాజీ ఎమ్మెల్యే వీవీఎస్ఎస్ చౌదరికి చెందిన అయ్యప్పస్వామి ఆలయంలో మంగళవారం మకర జ్యోతి దర్శనం, ఇరుముడుల సమ ర్పణ జరిగాయి. అయ్యప్పస్వామికి బూరులతో అభి షేకం చేశారు. స్వామివారిని దర్శించుకున్న అయ్యప్ప భక్తులు ఇరు ముడులు సమర్పించారు



# ఘనంగా గ్రామ దేవతల ఉత్సవాలు



సం క్రాంతిని పురస్కరించుకుని ఏడిద రోడ్డులో ఉన్న పేరంటాళ్లమ్మ అమ్మవారి ఉత్సవాన్ని మంగళవారం జరిపారు. అమ్మవారికి పలువురు ప్రజా ప్రతినిధులు, భక్తులు దర్శించుకున్నారు. ఏడిదలో వున్న చింతాలమ్మ అమ్మవారి ఉత్స వాలు ఘనంగా జరిగాయి. ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాల వద్ద విద్యుత్ కాంతులతో తీర్చిదిద్దారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

## జొన్నాడలో ఆకట్టుకున్న సారెకావిళ్లు

ఆలమూరు: ఆలమూరు మండలం జొన్నాడ లో పేరంటాలమ్మ జాతర మంగళవారం ఘనం గా జరిగింది. అమ్మవారికి కావిళ్లతో సారె తీసుకెళ్లడం ఆకట్టుకుంది. గ్రామస్తులంతా ఒకేసారి ఊరేగింపుగా కావిళ్లతో అమ్మవారికి పానకం, పిండి వంటకాలు, వస్త్రాలు తీసుకెళ్లి అమ్మవారికి చెల్లించి మొక్కులు తీర్చుకుంటారు. జొన్నాడ గ్రామస్తులతోపాటు మూలస్థానం గ్రామస్తులు సారె సమర్పించి మొక్కు చెల్లించారు.

## పసలపూడిలో వెంపర్తమ్మ జాతర

రాయవరం: మండలంలోని పసలపూడి గ్రామస్తుల ఇలవేల్పు వెంపర్తమ్మ జాతరను బుధవారం నిర్వహించారు. జాతర సందరరేగా అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. గ్రామంలో అమ్మవారి వెండి ఘటాన్ని గ్రామోత్సవం నిర్వహించారు. అమ్మ వారికి పసుపు, కుంకుమ, నైవేద్యం సమర్పించిన మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో పోతంశెట్టి వెంకటరెడ్డి, పోతంశెట్టి తాతారెడ్డి, చింతా శ్రీనివాసరెడ్డి, కర్రి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పసలపూడి చిన్న తలుపులమ్మ, సోమేశ్వరం దేవాంగుల వీధిలో పోతురాజు తీర్థం, లొల్ల బుల్లిబాపనమ్మ, గోగులమ్మ, కూర్మాపురంలో పోలేరమ్మ, చెల్లూరులో మద్దెమ్మ తల్లి, సత్మెమ్మ జాతరలు జరిగాయి.

## వైభవంగా పత్తిపాటమ్మ జాతర

కపిలేశ్వరపురం: మండలంలోని కాలేరులో నున్న పత్తిపాటమ్మ జాతర బుధవారం వైభవంగా జరిగింది. జాతరలో భాగంగా గరగన ృత్యాలు, విచిత్రవేషాలు, తీన్‌మార్ వాయిద్యాలు, బాజాభజంత్రీలతో పాటు బాణసంచా మధ్య జరిపారు. భక్తులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో మంగళవారం ఆలయం వద్ద ఆలయ అర్చకులు ఎర్రమిల్లి నాగవెంకట గురుచరణశర్మ ఆధ్వర్యంలో చండీహెూమం జరిపారు. గురువారం ఆలయం వద్ద అమ్మవారి తీర్థం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా రావులమ్మ జాతర

ఆలమూరు: ఆలమూరు గ్రామదేవత రావులమ్మ అమ్మవారి జాతర మంగళవారం రాత్రి జరిగింది. గరగన ృత్యాలు, పలు రకాల డప్పుల వాయిద్యాలు, బాణసంచా కాల్పులు ఆకట్టుకున్నాయి. గరగ న ృత్యాల మధ్య అమ్మవారికి గాంధీ బొమ్మ సెంటర్ నుంచి చెరువుగట్టున ఉన్న ఆలయానికి ఊరేగింపుగా తీసుకెళ్లారు. పెదపళ్ల గ్రామదేవత పోలేరమ్మ జాతర, గవ్వ ఉత్సవాలు జరిపారు. గుమ్మిలేరు గ్రామదేవత ఉరదాలమ్మ జాతర ఉత్సవాలు ఆలయ కమిటీ అధ్వర్యంలో పలు రకాల డప్పుల వాయిద్యాలు, గరగ న ృత్యాలతో ఘనంగా జరిపారు.

# శాంతి మార్గంలో నడవాలి

ప్రతి ఒక్కరూ అహింస సిద్ధాంతాన్ని పాటించాలని, శాంతిమార్గంలో నడవాలని ప్రముఖ బౌద్ధ భిక్షువు డాక్టర్ జ్ఞానదీప్ మహాథేరో పేర్కొన్నారు. బుధవారం బొజ్జన్నకొండ వద్ద బౌద్ధ మేళా సందరరేగా ఆయన పతాకావిష్కరణ చేసి, బౌద్ధ సంఘాల ప్రతినిధులతో కలసి పంచశీల శాంతియాత్ర నిర్వహించారు. అనంతరం కొండపైన ప్రధాన గుహలో బుద్ధుని విగ్రహం వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, పంచశీల సూత్రాల అవలంబనతో మనుషులకు ముక్తి లభిస్తుందని అన్నారు. బొజ్జన్నకొండ సంరక్షణకు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వారసత్వ సంపదకు భద్రత కల్పించాలని కోరారు. బొజ్జన్నకొండను పర్యాటక కేంద్రంగా ప్రకటించాలని, దీని నిర్వహణలో బౌద్ధ సంఘాలను భాగస్వాములను చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బౌద్ధభిక్షువు డాక్టర్ బోధరత్న సంఘ నాయర్ మహాథేరో, బౌద్ధ సంఘాల ప్రతినిధులు మాటూరి శ్రీనివాస్, బోరా వేణుగోపాల్ గౌతమ్, బల్లా నాగభూషణం, బొడ్డు కల్యాణరావు, తదితరులు పాల్గొన్నారు.

### కన్నుల పండువగా బొజ్జన్నకొండ తీర్థం

బొజ్జన్నకొండ వద్ద బుధవారం కన్నుల పండువుగా తీర్థం సాగింది. చుట్టుపక్కల గ్రామాలతో పాటు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. బొజ్జన్నకొండపైన బుద్ధునిఇ విగ్రహాలు, స్థూపాలను, గుహలయాలను తిలకించారు. కొండ దిగువన తీర్థంలో ఆనందంగా గడిపారు. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, జనసేన అనకాపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి భీమరశెట్టి రామక ృష?, తదితరులు తీర్థానికి హాజరై సందడి చేశారు. జిల్లాస్థాయి పతంగుల పోటీలను ప్రారంభించి విజేతలకు బహుమతులు అందజేశారు.

# ప్రముఖ పుణ్యక్షేత్రం అహోబిలంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పూజలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 15 పల్లె వెలుగు** దిగువ అహోబిలం క్షేత్రంలో బుధవారం రాత్రి అశేష జనవాహిని నడుమ అహోబిలేసుని పారువేట ఉత్సవం కన్నుల పండుగగా జరిగింది. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రధాన అర్చకులు వేణుగోపాలన్ ప్రత్యేక పూజలు చేశారు . ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు తీర్థప్రసాదాలు అందజేశారు, వేలాదిమంది భక్తుల గోవింద నామస్మరణల నడుమ ఈ ఊరేగింపు కొనసాగింది. శ్రీ జ్వాలా నరసింహస్వామి, శ్రీ వరద స్వామివారి ఉత్సవ మూర్తులు పూజలు అందుకున్న అనంతరం మండలంలోని బాచేపల్లి గ్రామానికి పల్లకి బయలుదేరింది. పారు వేట సందరరేగాఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ అధి రాజ్ సింగ్ రాణా పర్యవేక్షణలో డి.ఎస్.పి రవికుమార్ ఆధ్వర్యంలో సీఐలు డి మురలీధర్ రెడ్డి చిరంజీవి ఎస్సైలు హరిప్రసాద్ గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. టిడిపి నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు



# విహారంలో విషాదం

**రేవుపోలవరం వద్ద సముద్రంలో ఇద్దరు గల్లంతు**

**బాలుడి మృతి, జాడలేని యువకుడు**

**సరదాగా గడపడానికి కాకినాడ జిల్లా నుంచి రాక**

పండుగ సందరరేగా మండలంలోని రేవుపోలవరం సముద్రతీరంలో సరదాగా గడుపుదామని వచ్చిన వారికి తీవ్ర విషాదం ఎదురైంది. నీటిలో దిగి స్నానాలు చేస్తుండగా ఆకస్మికంగా అలలు ఎగిసి పడడంతో ఇద్దరు వ్యక్తులు నీటిలో మునిగిపోయారు. వీరిలో ఒకరిని ఒడ్డుకు తీసుకువచ్చి ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మ ృతిచెందాడు. మరొకరు గల్లంతయ్యారు. ఈ సంఘటనకు సంబంధించి నక్కపల్లి సీఐ రామక ృష? అందించిన వివరాలిలా ఉన్నాయి.

కాకినాడ జిల్లా తుని మండలం లోవకొత్తూరు గ్రామానికి చెందిన పలువురు కుటుంబాలతో సహా బుధవారం ఉదయం రేవుపోలవరం సముద్రతీరం వద్దకు వచ్చారు. మధ్యాహ్నం భోజనాలు చేసిన అనంతరం సముద్ర తీరంలో సరదాగా గడుపుతున్నారు. ఈ క్రమంలో ఒక్కసారిగా పెరిగిన అలల తాకిడితో బాషణపోయిన సాత్విక్(10) నీటిలో మునిగిపోయాడు. ఇది గమనించిన కాకర్ల మణికంఠ (23).. సాత్విక్‌ను రక్షించడానికి వెళ్లాడు. అలల ఉధ ృతి మరింత పెరగడంతో ఇద్దరూ నీటిలో మునిగిపోయారు. తీరంలో వున్న వారు పెద్దగా కేకలు వేయడంతో సమీపంలో వున్న మత్స్యకారులు వచ్చి సాత్విక్‌ను బయటకు తీసుకువచ్చారు. సీపీఆర్ చేసి, నక్కపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కానీ అప్పటికే మ ృతిచెందినట్టు వైద్యులు చెప్పారు. సముద్రంలో గల్లంతైన మణికంఠ కోసం మత్స్యకారుల సహాయంతో మెరైన్ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న నక్కపల్లి సీఐ రామక ృష?, మెరైన్ ఎస్ఐ రత్నశేఖర్‌తో కలిసి ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. సాయంత్రం ఆరు గంటల వరకు గాలించినా ఫలితం లేకపోయింది. చీకటి పడడంతో గాలింపు చర్యలు నిలిపివేశారు. కాగా సాత్విక్ మ ృతదేహాన్ని తుని ఏరియా ఆస్పత్రి మార్చురీకి తరలించినట్టు పోలీసులు చెప్పారు.

లోవకొత్తూరు గ్రామానికి చెందిన రాము, సరోజని దంపతుల కుమారుడైన సాత్విక్ నాలుగో తరగతి చదువుతున్నాడు. గల్లంతైన మణికంఠ పత్తిపాడు మండలం సింహాద్రిపురం గ్రామానికి చెందిన రాము, పార్వతి దంపతుల కుమారుడు. మణికంఠ పండగ సందరరేగా లోవకొత్తూరులో ఉన్న తన మేనమామ ఇంటికి వచ్చాడు. గ్రామస్థులతో కలిసి రేవుపోలవరం వచ్చి సముద్రంలో గల్లంతయ్యాడు. ఈ సంఘటనతో విహార యాత్ర విషాదంగా మారింది. ఈ ప్రమాదంపై ఎస్.రాయవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు



రేవుపోలవరం సముద్ర తీరంలో గల్లంతైన కాకర మణికంఠ



మృతిచెందిన సాత్విక్ (ఫైల్ ఫోటో)

# పేదల ఇళ్ల నిర్మాణానికి ఇసుక కొరత

**పేదల ఇళ్ల నిర్మాణానికి ఇసుక కొరత**


**రోజుకు 500 టన్నులు అవసరం**

**200 నుంచి 250 టన్నులు రాక**

**శ్రీకాకుళం జిల్లాలో ఒక రీచ్ నిలిపివేత**

పేదల కోసం చేపడుతున్న ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత ఏర్పడింది. వర్షాలు తగ్గడంతో నిర్మాణాలు జోరందుకున్నాయి. ప్రస్తుతం లేఅవుట్‌లలో కూలీలకు సరిపడా పనులు చేయడానికి రోజుకు సగటున 500 టన్నుల ఇసుక అవసరం కాగా 200 నుంచి 250 టన్నులు మాత్రమే సరఫరా అవుతోంది. శ్రీకాకుళం జిల్లాలో కేటాయించిన రెండు రీచ్‌లలో ఒకటి తాజాగా మూతపడడం, రవాణా చార్జీలు తగ్గించారని ఇసుక రవాణాకు లారీ యజమానులు ఆసక్తి చూపకపోవడం ఇందుకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు.

నగర శివారు మండలాల్లో 65కుపైగా లేఅవుట్‌లలో చేపడుతున్న ఇళ్ల నిర్మాణాలు వేగం పుంజుకునేందుకు ఇసుక కొరత అడ్డంకిగా మారింది. రోజుకు కనీసం 500 టన్నులు అవసరమవుతుందని అధికారులు అంచనా వేయగా 200 నుంచి 250 టన్నులు మాత్రమే సరఫరా చేస్తున్నారు. అన్ని లేఅవుట్‌లలో పనులు ఊపందుకుంటే ఇసుక డిమాండ్ మరింత పెరుగుతుందని చెబుతున్నారు. రెండు నెలల క్రితం ఉన్న ఇబ్బందులు తొలగి సుమారు నెల రోజులపాటు రోజుకు రమారమి 450 టన్నులు వరకూ సరఫరా అయ్యింది. అయితే శ్రీకాకుళం జిల్లాలోని రెండు రీచ్‌లలో ఒకటి తాజాగా మూతపడింది. గడచిన వారం రెండు వారాల నుంచి ఒక రీచ్ నుంచే ఇసుక ఇస్తున్నారు. దీంతో శ్రీకాకుళం నుంచి రోజూ వచ్చే లారీల సంఖ్య తగ్గిపోయింది. గతంలో మాదిరిగా రెండో రీచ్ కేటాయించాలని కోరినప్పటికీ ఇంతవరకూ శ్రీకాకుళం జిల్లా యంత్రాంగం నుంచి అనుమతి రాలేదు. ఇదిలావుండగా రాజమండ్రి వద్ద గోదావరి నది నుంచి ఇసుక సరఫరాకు రీచ్ కేటాయించినా అక్కడ లిఫ్టింగ్‌లో ఇబ్బంది వచ్చింది. బయట నిర్మాణాల కోసం బిల్డర్లు పోటీ పడి పైరవీలు చేసుకోవడంతో విశాఖ జిల్లా అవసరాలకు సరిపడా ఇసుక ఇవ్వడం లేదు.



ఇదిలావుండగా ఇసుక రవాణా కోసం కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత నిర?యించిన రేటును తాజాగా సవరించింది. శ్రీకాకుళం నుంచి విశాఖ జిల్లాలో లేఅవుట్‌కు ఇసుక సరఫరా చేసినందుకు టన్నుకు రూ.850 వరకు కిరాయి ఇచ్చేవారు. అయితే నగరంలో మూడుచోట్ల ప్రైవేటు ఇసుక యార్డులకు అనుమతి ఇచ్చిన ప్రభుత్వం...అక్కడకు సరఫరా నిమిత్తం ఫ్లాట్ రేటు ఖరారు చేయడంతో లారీ యజమానులకు టన్నుకు రూ.650 వరకు మాత్రమే దక్కుతుంది. దీనికితోడు మారుమూల ప్రాంతాల్లో ఉన్న లేఅవుట్‌ల వద్దకు ఇసుక సరఫరా చేసేందుకు లారీ యజమానులు ముందుకురావడం లేదు. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న లేఅవుట్‌లకు మాత్రమే సరఫరా చేస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఒక రీచ్ మూసివేత, రాజమండ్రి నుంచి పూర్తిగా ఇసుక అందకపోవడం, రవాణా చార్జీలు తగ్గడం వంటి అంశాల ప్రభావంతో జిల్లాలో ఇళ్ల నిర్మాణాలకు తగినంత ఇసుక రాకపోవడంతో పనుల జోరు తగ్గింది. ఈ నేపథ్యంలో గ ృహ నిర్మాణ సంస్థ అధికారుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది

# అనకాపల్లి చెత్తమయం

**కనుమ సందరరేగా పారిశుధ్య కార్మికులకు సెలవు**

**వీధుల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం**



పట్టణంలో ఎక్కడపడితే అక్కడ చెత్త, చెదారం పేరుకుపోయింది. కనుమ పండుగ సందరరేగా మునిసిపల్ పారిశుధ్య కార్మికులకు బుధవారం సెలవు కావడంతో పట్టణంలో చెత్త సేకరించలేదు. దీంతో డంపర్ బిన్‌లు నిండిపోవడంతో వాటి పక్కనే చెత్త చెల్లాచెదురుగా పడివుంది. వీటి వద్ద కుక్కలు, పందులు విహరిస్తుండడంతో పరిస్థితి మరింత అధ్వానంగా తయారైంది. సంక్రాంతి పండుగ రోజు ఇళ్ల నుంచి వ్యర్థాలు అధికంగా రావడం, బుధవారం పారిశుధ్య కార్మికులకు సెలవు కావడంతో ప్రజల్లో ఇళ్లల్లోని చెత్తను తీసుకువచ్చి డస్ట్‌బిన్లు వద్ద పడేశారు. గురువారం ఉదయానికి చెత్తాచెదారం మరింత పెరిగే అవకాశం వుంది. చెత్త పేరుకుపోయిన విషయమై జీవీఎంసీ జోనల్ కమిషనర్ బీవీ రమణను 'ఆంధ్రజ్యోతి' సంప్రదించగా.. పట్టణంలోని అన్ని పాంతాల్లో గురువారం మధ్యాహ్నంకల్లా చెత్తను సేకరించి విశాఖలోని డంపింగ్‌యార్డుకు తరలిస్తామని చెప్పారు

# స్కూల్ కాంప్లెక్స్‌లు పునర్వ్యవస్థీకరణ




**జిల్లాలో 54 స్కూల్ కాంప్లెక్స్‌లు**

**ఒక్కో కాంప్లెక్స్ పరిధిలో 800-1,000 విద్యార్థులు, 40-50 ఉపాధ్యాయులు ఉండేలా కసరత్తు**

**కాంప్లెక్స్ కేంద్రమైన ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలకు పర్యవేక్షణ బాధ్యతలు**

**బోధనేతర సిబ్బంది లేనిచోట్ల ఇబ్బందులు**

**విశాఖపట్నం, జనవరి 15** పాఠశాల విద్యా శాఖ పరిధిలో గల ప్రాథమిక, ఉన్నత పాఠశాలల పనితీరును మెరుగుపరిచేందుకు స్కూల్ కాంప్లెక్స్‌లను పునర్వ్యవస్థీకరించాలని ప్రభుత్వం నిర?యించింది. ఇకపై పాఠశాలలు, ఉపాధ్యాయులపై అజమాయిషీ బాధ్యతను సంబంధిత కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు అప్పగించనున్నది. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీచేసింది.

విశాఖ జిల్లాలో ఇప్పటివరకూ గల 51 స్కూల్ కాంప్లెక్స్‌లకు అదనంగా మరో మూడు మంజూరుచేసింది. దీంతో కాంప్లెక్స్‌ల సంఖ్య 54కు చేరింది. వీటిలో కేటగిరీ-ఎ కింద 51, కేటగిరీ-బి కింద మూడింటిని గుర్తించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా విద్యా శాఖ అధికారులు స్కూల్ కాంప్లెక్స్‌ల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియపై కసరత్తు చేస్తున్నారు. తాజా ఉత్తర్వుల మేరకు గ్రామీణ ప్రాంతంలో 10 నుంచి 15, నగర పరిధిలో ఎనిమిది నుంచి పది కిలోమీటర్ల పరిధిలో ఉన్న ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఒక స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోకి తీసుకువస్తారు. స్కూల్ కాంప్లెక్స్‌గా గుర్తించే ఉన్నత పాఠశాల మధ్యలో అంటే దాని పరిధిలో ఉన్న పాఠశాలలకు అందుబాటులో ఉండాలి. ఒక స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో 40 నుంచి 50 మంది ఉపాధ్యాయులు, 800 నుంచి 1,000 మంది విద్యార్థులు ఉండేలా చూసుకోవాలి. ఇంకా ఒక పంచాయతీ పరిధిలో ఉన్న పాఠశాలలన్నింటినీ ఒక స్కూల్ కాంప్లెక్స్ కిందకు తీసుకురావాలి తప్ప రెండుగా విభజించకూడదని పాఠశాల విద్యా శాఖ స్పష్టంచేసింది. గతంలో యూపీ పాఠశాలలను స్కూల్ కాంప్లెక్స్ కేంద్రాలుగా గుర్తించగా ఇప్పుడు వాటిని రద్దు చేశారు.

స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు పలు బాధ్యతలు అప్పగించనున్నారు. తన పరిధిలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల పర్యవేక్షణను ఆయనే చూడాలి. టీచర్ల పనితీరు, జీతాలు డ్రా చేయడం, సెలవులు మంజూరుచేయడం, ఇతర పాలనాపరమైన బాధ్యతలు చూడాల్సింది కూడా కాంప్లెక్స్ హెచ్‌ఎంలే. తన పాఠశాలతోపాటు కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల పర్యవేక్షణ చూడాలి. అయితే...జిల్లాలో కాంప్లెక్స్‌లుగా గుర్తించిన పలు ఉన్నత పాఠశాలల్లో బోధనేతర సిబ్బంది లేరు. అటువంటప్పుడు స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో సుమారు 40 నుంచి 50 మంది టీచర్ల బిల్లులు, ఇతర అంశాలు, పరీక్షల నిర్వహణకు సంబంధించి వ్యవహారాలు చూసుకోవడం హెచ్‌ఎం ఒక్కరి వల్ల కాదని సీనియర్ హెచ్‌ఎం ఒకరు వ్యాఖ్యానించారు. స్కూల్ కాంప్లెక్స్‌లలో ఉన్న సీఆర్పీలకు సమగ్రశిక్షా అభియాన్ అనేక పనులు అప్పగిస్తోంది. మండల విద్యా శాఖ కార్యాలయంలో పనులను ఉపాధ్యాయులే చేస్తున్నట్టు భవిష్యత్తులో స్కూలు కాంప్లెక్స్‌లో గుమస్తా పనులను టీచర్లకు అప్పగించే అవకాశం ఉందని మరో టీచరు అభిప్రాయపడ్డారు. పాఠశాలలను బలోపేతం చేసేందుకు ఏ విధానం అమలుచేసినా ఇబ్బందిలేదని, అందుకు తగిన విధంగా వ్యవస్థను ఏర్పాటుచేయాలని కోరారు. ఇప్పటివరకూ తూతూమంత్రంగా ఉన్న స్కూల్ కాంప్లెక్స్‌లను బలోపేతం చేయాలన్న ఆలోచనకు అనుగుణంగా అన్ని వనరులు సమకూర్చాలని సూచించారు.

# గోకులాలు కళకళ

**చురుగ్గా సాగుతున్న పశువుల షెడ్ల నిర్మాణం**

**జిల్లా రైతులకు 804 గోకులాలు మంజూరు**

**ఇప్పటికే 236 షెడ్ల నిర్మాణం పూర్తి**

**సంక్రాంతి సందరరేగా ప్రారంభించిన ప్రజాప్రతినిధులు**

**మిగిలిన షెడ్ల పనులు ఈ నెలాఖరులోగా పూర్తి**

జిల్లాలో గోకులం పథకం కింద పశువులకు షెడ్ల నిర్మాణం ముమ్మరంగా సాగుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 804 మంది రైతులకు గోకులాలు మంజూరుకాగా, ఇప్పటికే 236 షెడ్ల నిర్మాణం పూర్తయ్యింది. మిగిలిన వాటి నిర్మాణ పనులు ఈ నెలాఖరులోగా పూర్తవుతాయని పశుసంవర్థక శాఖ అధికారులు చెబుతున్నారు. కూటమి అధికారంలోకి వస్తే గత టీడీపీ హయాంలో అమలు చేసిన గోకులం పథకాన్ని పునరుద్ధరిస్తామని సాధారణ ఎన్నికల ముందు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు హామీ ఇచ్చారు. వాగ్దానం చేసిన మేరకు అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే గోకులం పథకాన్ని అమల్లోకి తెచ్చారు. గతంలో పశువులకు మాత్రమే షెడ్లు మంజూరు చేయగా, ఈసారి గొర్రెలు/ మేకలు, కోళ్లకు కూడా షెడ్లు నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పశువుల షెడ్డు నిర్మాణానికి అయ్యే వ్యయంలో పది శాతం, గొర్రెలు/ మేకలు, కోళ్ల షెడ్ల నిర్మాణ వ్యయంలో 30 శాతాన్ని రైతులు భరిస్తే చాలు. మిగిలిన సొమ్మును ఉపాధి పథకం నుంచి మంజూరు చేస్తుంది. గత ఏడాది జూలై ఒకటిన ఈ పథకం ప్రారంభం కాగా, పశుసంవర్థక శాఖ అధికారులు అర్హులైన రైతుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించారు.

పశువుల షెడ్లను మూడు కేటగిరీలుగా విభజించారు. రెండు పశువులకు సరిపడ షెడ్డు (యూనిట్) నిర్మాణానికి రూ.1.15 లక్షలు, నాలుగు పశువులు అయితే రూ.1.85 లక్షలు, ఆరు పశువులు అయితే రూ.2.3 లక్షలుగా నిర?యించారు. ఇందులో కేవలం పది శాతం సొమ్మును మాత్రమే రైతులు భరించాలి. ఇక 20 గొర్రెలు/ మేకలు వుంటే రూ.1.3 లక్షలు, 50 జీవాలు వుంటే రూ.2.3 లక్షలు, వంద కోళ్లు అయితే రూ.87 వేలు, 200 కోళ్లు వుంటే రూ.1.32 లక్షలతో షెడ్లు నిర్మించుకోవచ్చు. వ్యయంలో 30 శాతాన్ని రైతులు భరించాలి. దీంతో రైతులు పెద్ద సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నారు. ప్రాధాన్యతా క్రమంలో 804 మంది రైతులకు గోకులాలను మంజూరు చేశారు. ఇప్పటికే 236 షెడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. సంక్రాంతి సందరరేగా ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు జరిపారు. మిగిలిన గోకులాల షెడ్ల నిర్మాణాన్ని ఈ నెలాఖరులోగా పూర్తి చేసి రైతులకు అప్పగిస్తామని జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి బి.రామ్మోహన్‌రావు తెలిపారు. గోకులం పథకం కింద పశువులు, జీవాలు, కోళ్లకు షెడ్లు నిర్మించుకోవాలనుకునే రైతులు సమీపంలోని పశువసంవర్థక శాఖ అధికారులు/ సిబ్బందిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు



# పొగాకు పంట పండింది

వాతావరణం అనుకూలించడంతో ఈసారి వైట్‌బర్లీ పొగాకు పంట పడింది. ప్రస్తుతం మార్కెట్లో మంచి ధర పలుకుతుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి రెట్టింపు దిగుబడి రావడంతో ఖుషీ అవుతున్నారు.

జిల్లాలో కొయ్యూరు, రాజవొమ్మంగి, అడ్డతీగల మండలాలతో పాటు దీన్ని ఆనుకుని ఉన్న అనకాపల్లి జిల్లాకు చెందిన గొలుగొండ, నాతవరం మండలాల్లో ఐదేళ్ల క్రితం వరకు వేలాది ఎకరాల్లో వైట్‌బర్లీ పొగాకు సాగు చేసేవారు. ఆ తరువాత మద్దతు ధర లేకపోవడం, కొనుగోళ్లకు టొబాకో కంపెనీలు ఆసక్తి చూపకపోవడం, వాతావరణం అనుకూలించకపోవడంతో రైతులు సాగు విస్తీర?ం తగ్గించేశారు. వైట్‌బర్లీ పొగాకు సాగు చేసే రైతులను గతంలో ఎంఎల్, ఐటీసీ నాగార్జున వంటి ప్రైవేటు కంపెనీలు ప్రోత్సహించేవి. సాగుకు అవసరమైన పెట్టుబడిలో భాగంగా నారు, ఎరువులు అందజేయడంతో పాటు తగిన గిట్టుబాటు ధర కల్పిస్తూ కొనుగోలు చేసేవి. అలాగే రుణాలు, పురుగు మందులు, పొగాకు ఆరబెట్టుకునేందుకు పాకల నిర్మాణాలకు అవసరమైన టార్పాలిన్లు సరఫరా చేసి పంట కొనుగోలు సమయంలో ఇచ్చిన పెట్టుబడి మినహాయించి మిగిలిన మొత్తాన్ని చెల్లించేవి. ఆ తరువాత ఆ కంపెనీల నుంచి ప్రోత్సాహం లేక సాగు విస్తీర?ం తగ్గింది. సరైన ధర పలకకపోవడం, దిగుబడి తగ్గడంతో ఐఎల్‌టీడీ, నాగార్జున, ఎంఎ, తదితర కంపెనీలు మూతపడ్డాయి. దీంతో చిలకలూరిపేటకు చెందిన మద్ది లక్ష్మయ్య అండ్ కో, ఐటీసీ కంపెనీలు తిరిగి రైతులను సాగు విస్తీర?ం పెంచేలా ప్రోత్సహించాయి. నారు, ఎరువులు, పురుగు మందులు సరఫరా చేయడం ప్రారంభించాయి. దీంతో రైతులు ఇరిగేషన్ సాగుకు మక్కువ చూపించడంతో ప్రస్తుతం ఒక్క మండల పరిధిలో ఆరు పంచాయతీల్లో రెండు వేల ఎకరాలు, మిగిలిన మండలాల్లో 25 వేల ఎకరాలకు పైబడి సాగు అవుతోంది. రెండేళ్ల క్రితం వరకు పొగాకు కొనుగోలు ధర కిలో రూ.100లోపు ఉండేది. గత ఏడాది నుంచి రూ.150 ఉంది. ఈ ఏడాది మరో రూ.5లు పెంచి ఎంఎల్, ఐటీసీ కంపెనీలు కిలో రూ.155లుగా ధర ప్రకటించాయి. గత సంవత్సరం వరకు ఎకరానికి 400 నుంచి 700 కిలోల వరకు దిగుబడి రాగా, ఈ ఏడాది ఎకరాకు 800 కిలోల నుంచి టన్ను వరకు దిగుబడి వచ్చింది. వాసన, నాణ్యత ఆధారంగా కంపెనీలు ధర నిర?యిస్తారు. గత ఏడాది ఏజెన్సీతో పాటు మైదాన జిల్లాలో సుమారుగా 40 లక్షల కిలోలు కొనుగోలు చేయగా, ఈ ఏడాది సాగు విస్తీర?ం పెరగడంతో ఎంఎల్, ఐటీసీ కంపెనీలు 70 లక్షల కిలోలు కొనుగోలు లక్ష్యంగా నిర్దేశించుకున్నాయి.



**జోరుగా పొగాకు కొనుగోళ్లు**

మండలంలో వైట్‌బర్లీ పొగాకు కొనుగోళ్లు జోరుగా సాగుతున్నాయి. మద్ది లక్ష్మయ్య కంపెనీ, ఐటీసీ కంపెనీల ఆధ్వర్యంలో బాలారం, కంఠారం, కొమ్మిక ప్రాంతాల్లో కొనుగోలు జరుపుతున్నారు. ఎంఎల్ కంపెనీ ఏరియా మేనేజర్ భాస్కరరావు, సర్కిల్ మేనేజర్ సనత్, ఐటీసీ కంపెనీ మేనేజర్ తారక్‌ల ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు చేసిన బర్లీ పొగాకు బేళ్లకు సంబంధించి నగదు రైతుల ఖాతాలో జమకావడంతో వారు ఆనందంలో ఉన్నాయి. సంక్రాంతి పండుగనాడు డబ్బులు అందడంతో తమ అవసరాలు తీరాయని రైతులు సంబరపడుతున్నారు

# కలల దేశంగా అమెరికా ఎప్పుడైనా ఉందా?

జాతీయవాదం... దాదాపు 200 ఏళ్లకు పైగా ప్రజలను ఉర్రూతలూగిస్తోంది. అన్ని సందరాల్లోనూ దీని ప్రభావం స్పష్టంగా కనపడకపోవచ్చు. సాధారణ ప్రజలు చాలాసార్లు జాతీయవాద ప్రేరణతో వ్యవహరించి ఉండకపోవచ్చు. కానీ కీలక సందరాల్లో విపరీతంగా ప్రభావితం చేసిన భావజాలాల్లో జాతీయవాదమే ప్రధానమైంది. జాతీయవాదం కోసం సర్వంధారపోసినవారు అన్ని దేశాల్లోనూ కనపడతారు. ఇదంతా ఒకవైపు కథే! మరోవైపు నుంచి చూస్తే విపరీత జాతీయవాదం స ృష్టించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. అనేక యుద్ధాలకు, దారుణాలకు, వైషమ్యాలకు, విద్వేష ఆలోచనలకు కారణమై కోట్ల మంది జీవితాలను విఛిన్నం చేసిందీ జాతీయవాదమే! యుద్ధోన్మాదాలను రగిలించిన నాయకులందరూ జాతీయవాదాన్ని స్మరిస్తూనే రక్తపుటేరులను పారించారు.

మితిమీరిన జాతీయవాదంతో ఏ దేశంలోనైనా నలిగిపోయేది మైనారిటీలే. చరిత్రను తవ్వితీస్తే కనపడేది ఈ చేదు నిజమే. దేశంలోని మెజారిటీ ప్రజలను... మతపరంగానో, భాషపరంగానో, జాతిపరంగానో (రేస్), ప్రాంతంపరంగానో ప్రధాన సమూహంగా గుర్తించి వారందరికీ ఒకే తరహా ఉమ్మడి ప్రయోజనాలు ఉంటాయని ప్రచారం చేయటమే అతి జాతీయవాదంలో విశేషంగా ఉంటుంది. ప్రధాన సమూహ ప్రజల మధ్య తేడాలనూ, అసమానతలనూ గుర్తించకుండా క ృత్రిమ జాతి ఆధిక్య భావాల చుట్టూ ప్రచారాన్ని కేంద్రీకరించి ఉద్రేకపరచటమే జాతీయవాదాల్లో తరచూ కనపడుతుంది. దేశం గొప్పగా భావించే సాంస్క ృతిక వారసత్వాన్ని మైనారిటీలు అంగీకరించటం లేదనీ మనం తరచూ వింటూంటాం. సాంస్క ృతిక ప్రత్యేకతలను వదులుకోనివారిని సందేహద ృష్టితో చూడటం సంకుచిత జాతీయవాదంలో ప్రధానంగా కనపడుతుంది.

ప్రజాస్వామ్యానికి అగ్రదేశంగా మనందరమూ భావిస్తున్న అమెరికాలోనూ ఆది నుంచి ఇదే ధోరణి కనపడుతుంది. హెచ్1బి వీసాలను ఆసియావాసులు దుర్వినియోగం చేస్తున్నారనీ ఉన్నత చదువుకోసం వచ్చి ఉద్యోగాలను ఎగరేసుకుపోతున్నారనీ ప్రస్తుతం అమెరికాలో చెలరేగిపోతున్న విమర్శల వెనుకా మెజారిటీ శ్వేత జాతీయవాద విపరీత పోకడే వెల్లడవుతోంది. కుల, తెగ మనస్తత్వాల కంటే జాతీయవాదం విశాలమైనదే కావచ్చు. కానీ జాతి, వర? ఆధిక్యంపై జాతీయవాదం ఆధారపడిన చోట అమెరికా అయినా మరో చోటైనా జరిగే దురాగతాలు ఇంచుమించుగా ఒకేరకంగా ఉంటాయి. జాతీయవాదం పేరుతో సంకుచిత్వం పెరిగే కొద్దీ మైనారిటీలకు క్షోభ ఎక్కువవుతుంది. సందరాన్నీ బట్టి ఈ క్షోభ రూపం ఆధారపడి ఉంటుంది. అమెరికన్ల ఉద్యోగాలను కొట్టేస్తున్నారన్న విమర్శ ఆసియావాసులను ప్రస్తుతం క్షోభపెడుతోంది. చదువు ముగిసిన తర్వాత ఉద్యోగాలు చేసే కాలాన్ని బాగా తగ్గించాలనే డిమాండు ఊపందుకుంటోంది. ఇది జరిగితే బాగా నష్టపోయేది భారతీయులే. లక్షలు ఖర్చుపెట్టి అమెరికాలో చదువుతున్న మొత్తం విదేశీ విద్యార్థుల్లో 25 శాతం పైగా భారతీయులే ఉన్నారు. 2022%--% 23లో 2,68,923 మంది భారతీయ విద్యార్థులు అమెరికాకు వెళ్లారు.

అభివ ృద్ధిచెందిన దేశాల్లో పలుచోట్ల జనాకర్షణ, ఉన్మాద నినాదాలతో ఓట్ల రాజకీయాల్లో పైచేయి సాధిస్తున్న నేతల్లో విపరీత జాతీయవాద పోకడలు లేని వాళ్లను వేళ్లమీద లెక్కపెట్టొచ్చు. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా గెలవటంతో ఈ విపరీతం మోతాదు బాగా మించిపోతోంది. ఎక్కడెక్కడి నుంచో వచ్చే వారిని అక్కున చేర్చుకుని నివాసయోగ్యాన్ని కలిగించే దేశంగా అమెరికా గురించి ఘనంగా చెప్పుకోవటం అందరమూ వినే ఉంటాం. అమెరికాను వలసదారుల దేశంగా (ఎ నేషన్ ఆఫ్ ఇమ్మిగ్రంట్స్) వరి?ంచి బాగా ప్రాచుర్యం కల్పించటంలో ఒకనాడు ఆ దేశాధ్యక్షుడిగా వ్యవహరించిన జాన్.ఎఫ్.కెన్నడి పాత్ర చాలా ఉంది. 'వలసదారుల దేశం' పేరుతో 1958లో కెన్నడి ఒక వ్యాసం రాశారు. దాన్నే తర్వాత పుస్తకంగానూ ప్రచురించారు. 1961లో కెన్నడి అధ్యక్షుడిగా ఎన్నికకావటానికి ఆ పుస్తకం చాలా తోడ్పడింది. వలసదారులకు, శరణార్థులకు సురక్షిత ప్రదేశంగా ఉన్నప్పుడే అమెరికా ఘనత గొప్పగా ఉంటుందని కెన్నడి ప్రగాఢంగా చెప్పినా అది చాలా సందరాల్లో అమలుకాని ఆదర్శంగానే ఉండిపోయింది. అనేక దేశాల నుంచి వచ్చిన వలసదారుల అనుభవాలనూ, చరిత్రలనూ స్ప ృశిస్తూ జాక్లిన్ బాక్‌హౌస్.. 'ఎ న్యూ హిస్టరీ ఆఫ్ ఇమ్మిగ్రేషన్' పేరుతో రాసిన పుస్తకంలో ఇందుకు ఎన్నో ఉదాహరణలు ఇచ్చారు. అమెరికా స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్న తొలినాళ్లలో అంటే 1790లో తీసుకొచ్చిన 'నేచరలైజేషన్ యాక్ట్'లోనే వలసలకు కఠిన పరిమితులు విధించారు. పశ్చిమ యూరపు నుంచి వచ్చిన వారికే పౌరసత్వాన్ని ఇచ్చే వీలు కల్పించారు. అందుకే 1840%--%90 మధ్య వలసదారుల్లో 90 శాతం మంది యూరపు నుంచే వచ్చారు. 1919 వరకూ కూడా ఈ పరిస్థితి అసలు మారలేదు. రెండు ప్రపంచ యుద్ధాల మధ్య కాలంలో వలసలు దాదాపుగా ఆగిపోయాయి.









అమెరికాకు ఒకవైపున అట్లాంటిక్, మరోవైపున పసిఫిక్ మహాసముద్రాలు ఉన్నాయి. వీటి మధ్య భూభాగాలను కలుపుతూ రైల్వేలైన్లు వేయటం చాలా సంక్లిష్టమైన పని. అరణ్యాలు, ఉధ ృతంగా ప్రవహించే నదులు, మహాపర్వతాలతో కూడిన ప్రాంతాల్లో పనిచేయటానికి స్థానిక అమెరికన్లు ముందుకురాలేదు. చివరికి చైనా నుంచి వేలాదిమంది కార్మికులను రప్పించి, అతి తక్కువ వేతనాలతో రైల్వేలైన్లను పూర్తిచేశారు. అప్పటికే శాన్‌ఫ్రాన్సిస్కోలో పనుల కోసం వెతుకుతూ ఉన్న చైనీయులనూ రంగంలోకి దించారు. లైను పూర్తయ్యే లోపల వందల చైనా కార్మికులు చనిపోయారు. 90 శాతం మంది చైనా కార్మికులు రైల్వేలైను నిర్మాణంలో పాల్గొంటే అమెరికన్ల సంఖ్య 10 శాతానికి మించలేదు. 1869 మే 10 నాటికి లైను పూర్తయింది. ఆ సందర్భంగా ఘనంగా ప్రారంభోత్సవ వేడుకలు నిర్వహించారు. వేడుకల ఫోటోల్లో ఒక్క చైనా కార్మికుడు కూడా లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అంతటి చిన్నచూపు, ఏహ్యత ఆనాడు ఉండేవి. ఏళ్లపాటు పనిచేసినందుకు తమకు పౌరసత్వం కల్పించాలని కోరారు. దానికి ససేమిరా అనటమే కాదు మొత్తంగా చైనీయులను అమెరికాలోకి అడుగుపెట్టకుండా 1882లో 'చైనీస్ ఎక్స్‌క్లూజన్ యాక్ట్'ను తీసుకువచ్చారు. 1902లో వాళ్ల పౌరసత్వాలనూ రద్దుచేశారు. కాలిఫోర్నియాలో అయితే 1882 కంటే ముందే చైనీయులకు ఉన్న ఓటుహక్కునూ రద్దుచేశారు. 1917లో మొత్తంగా ఆసియాదేశాల నుంచే ప్రజలు రాకుండా నిషేధం విధించారు. ఆ తర్వాత 1924లో తీసుకువచ్చిన వలసల చట్టం దేశాలు, జాతుల వారీ కోటాలను ప్రవేశపెట్టి ఆంక్షలను మరింతగా పెంచింది. ఇందుకు 1890నాటి అమెరికాలోని జాతుల జనాభా సంఖ్య ఆధారంగా వలసల కోటాను నిర?యించారు. అప్పటికే అమెరికాలో ఉన్న ఒక జాతి జనాభాకు 2 శాతానికి మించి ఏ దేశం నుంచి వలసదారులను అనుమతించకుండా చర్యలు ఈ చట్టంలో ప్రతిపాదించారు. ఆసియా ప్రజలకు పూర్తిగా తలుపులు మూసివేశారు. దక్షిణ, తూర్పు యూరపు దేశాల ప్రజలపైనా చాలా నిషేధాలు పెట్టారు. చివరికి అనేక ఒత్తిళ్ల అనంతరం 1965లో తీసుకువచ్చిన 'ఇమ్మిగ్రేషన్ అండ్ నేషనాలిటీ యాక్ట్' కోటాల పద్ధతిని ఎత్తివేయటంతోనే ఆసియా వాసులకు అమెరికాలో ప్రవేశం కాస్త సులభమైంది. భారతీయులు కూడా ఈ చట్టం తర్వాతే అమెరికాకు వెళ్లటం మొదలుపెట్టారు. నిజానికి 1965 నాటి చట్టానికి అంతకు ముందు ఏడాది అమల్లోకి తెచ్చిన పౌరహక్కుల చట్టం చాలా తోడ్పడింది. నల్లజాతీయులు సాగించిన మహత్తర పోరాటాలతోనే అది సాధ్యమైంది. పౌరహక్కుల చట్టమే లేకపోతే ప్రజాస్వామ్యం గురించి, సమన్యాయపాలన గురించి, పౌరసమానత్వం గురించి ప్రపంచానికి నీతులు చెప్పే నైతిక అర్హతే అమెరికాకు ఉండేది కాదు.

అవకాశాల సీమగా ఇప్పటికీ అమెరికాను పరిగణిస్తూ ప్రతి ఏటా దాదాపు లక్షల మందికి పైగా ప్రజలు అక్కడికి వెళుతున్నారు. 2021%--%24 మధ్య సగటున ఏడాదికి 24లక్షల మంది అక్కడికి చేరుకున్నారు. 1965 నుంచి చూస్తే క్రమేపీ లాటిన్ అమెరికా, ఆసియా నుంచి అమెరికాకు వెళ్లే వారి సంఖ్య బాగా పెరిగింది. మొత్తం వలసదారుల్లో 50 శాతం వారే ఉన్నారు. ఇంతగా వెళుతున్న వారందరికీ అక్కడ సమభావనతో సమాజంలో స్వాగతం లభిస్తోందనీ ఇప్పటికీ చెప్పలేం. ఎన్నోరూపాల్లో శ్వేతజాతి ఆధిక్యతా ధోరణులు ఎదురవుతున్నాయని చెబుతూ చాలా రచనలు వస్తున్నాయి.

అమెరికా స్వాతంత్ర్య ప్రకటన మనిషి స్వేఛకూ సంతోషానికీ జీవికకూ పట్టంకడుతూ చాలా ఉదాత్తంగా ఉంటుంది. మనుషులు సమానంగానే పుట్టారనీ, విస్మరించలేని కొన్ని సహజ హక్కులను స ృష్టికర్త వారికి కల్పించారనీ అందులో జీవిక హక్కు, స్వేఛ, సంతోషాన్వేషణ ప్రధానమైనవనీ ఆ ప్రకటన స్పష్టం చేసింది. అమెరికాలోని ఆదిమవాసులనూ ఆఫ్రికా నుంచి బానిసలుగా బలవంతంగా కొనుగోలుచేసి తెచ్చిన లక్షోపలక్షల మందినీ ఆ సహజ హక్కులకు అర్హులుగా చూడలేదు.

ఆఫ్రికా నుంచి నల్లజాతి ప్రజలను 16%--%19 శతాబ్దాల మధ్య కోటిమందిని బానిసలుగా అమెరికాకు తరలించారు. చరిత్రలో ఇంతమందిని ఇలా తరలించటం జరగలేదు. మెక్సికన్లది మరో విషాద చరిత్ర. మెక్సికో, అమెరికా మధ్య 1846%--%1848లో యుద్ధం జరగక ముందు అరిజోనా, కాలిఫోర్నియా, కలరాడో, నివాడ, ఓక్లహోమా, టెక్సస్, న్యూమెక్సికో, యూటా రాష్ట్రాల్లో చాలా భూభాగాలు మొత్తంగానో, పాక్షికంగానో మెక్సికో కిందే ఉండేవి. ఆ యుద్ధంలో మెక్సికో సగం భూభాగాన్ని కోల్పోయింది. కోల్పోయిన భూభాగాల్లో మెక్సికన్ల ఆస్తులు, ఉపాధికి భంగం కలగకూడదని ఒప్పందం కుదిరినా దాన్ని ఖాతరు చేయలేదు. అప్పటి నుంచీ మెక్సికన్లు కోల్పోయిన భూభాగాల్లో ప్రవేశించటానికి ఎడతెగని ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.

చరిత్రను విశాల మానవతా ద ృక్పథంతో చూస్తే అమెరికా నుంచి నేర్చుకునేది ఎంత ఉందో నేర్చుకోతగనిదీ అంతకంటే ఎక్కువే ఉంది. వలసల చరిత్రలోని విషాదాలనూ రాజకీయాలనూ జాతి ఆధిక్యతా ధోరణులనూ తెలుసుకుంటేనే ఈనాటి ట్రంప్ విధానాల నేపథ్యమూ అర్థం అవుతుంది. అమెరికా ఆధిక్యతకూ శ్వేతవర్గానికీ పెద్దపీట వేయాలనే తర్కానికీ ట్రంప్‌తో మళ్లీ ఊపు వచ్చినా దాని మూలాలు ఇప్పటివి కావు! ఆధిపత్య భావజాలాలపై ఆధారపడిన జాతీయవాదాలు ఎక్కడైనా అమానవీయాలే! అందుకే 'కలలదేశం'లో సామాజిక సమానత్వ ఆదర్శాల అమలూ అసంపూర?మే! భిన్నజాతుల ప్రజల మధ్య వివాహాలు 1967 వరకూ చట్టవిరుద్ధమైన చోట అదెంత ఉండి ఉంటుంది?

## పేపర్ హ్యాకర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

### తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి

కా్రప్రా, జనవరి 15 (పేపర్ హ్యాకర్లు (పత్రికలను ఇంటింటికి వేసే వారు) ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి క ృషి చేస్తానని తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో బుధవారం జరిగిన తెలంగాణ ప్రింట్ మీడియా డిస్ట్రిబ్యూటర్ల సంఘం రాష్ట్ర రెండో మహాసభకు శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. దినపత్రికలను ఎంత అందంగా ముద్రించినా.. ఆ పత్రిక పాఠకుడి వద్దకు చేరకపోతే దానికి విలువ ఉండదన్నారు. ప్రచురితమైన పత్రికలను పాఠకుల వద్దకు చేర్చడంలో హ్యాకర్ల పాత్ర కీలకం అని పేర్కొన్నారు.

పేపర్ హ్యాకర్లకు అసంఘటిత రంగ కార్మికులుగా గుర్తింపు లభిస్తే ప్రభుత్వం తరపున వారికి అనేక ప్రయోజనాలు అందుతాయని చెప్పారు. ఈ విషయాన్ని ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి హ్యాకర్లకు అన్ని సౌకర్యాలు కల్పించేలా తన వంతు క ృషి చేస్తానని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా డిస్ట్రిబ్యూటర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మనమాల సత్యం, ప్రధాన కార్యదర్శి రాంప్రసాదరావు, రాష్ట్ర కోశాధికారి ఉప్పు రాజేందర్, కరా?టక నుంచి ప్రశాంత్, బూపేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటరమణ, ఈసీఐఎల్ ఏరియా ప్రతినిధులు శ్రీను ధశరథ్, గంగాధర్, బిజ్జు, హమీద్, ఎం.నరేష్, కె.నరేష్, శ్రీనివాస్, సంఘం 33 జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, పేపర్ వెండర్లు, డిస్ట్రిబ్యూటర్లు, పేపర్ హ్యాకర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి

### ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, ప్రత్యేక అధికారి సుధారాణి



కందుకూరు,జనవరి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని ఆర్డీవో కె.జగదీశ్వర్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి సుధారాణి సూచించారు. బుధవారం ఎంపీడీవో సరిత, తహసీల్దార్ కె.గోపాల్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు, ఉపాధి హామీ పథకం అధికారులు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందన్నారు. భూ సర్వే సమయంలో డిజిటల్ మ్యాప్ ద్వారా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు దరఖాస్తులు చేసుకున్న వారి నివేదికలను ఇప్పటివరకు కొన్ని గ్రామాల్లో పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ చేయలేదని, ఆ ప్రక్రియ వెంటనే చేపట్టాలన్నారు. అలాగే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్తరేషన్‌కార్డుల లబ్ధిదారుల ఎంపికను ఈనెల 16 నుంచి 20వరకు గ్రామాల్లో పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ జగన్మోహన్‌రెడ్డి, ఎంపీవో గీత, అధికారులు పాల్గొన్నారు

## రుణాల కోసం పాస్‌పుస్తకాలు అడగొద్దు

### వ్యవసాయేతర, అబాదీ భూములకు ప్రత్యేక పోర్టల్

### భూభారతి చట్టం-25 గెజిట్ విడుదల



హైదరాబాద్, జనవరి 15 తెలంగాణ భూభారతి(రికార్డ్ ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం–2025 గెజిట్ విడుదలయింది. తెలంగాణ భూమి హక్కులు పట్టాదార్ పాస్‌పుస్తకం–2020(ధరణి)ను సవరించి, ఇటీవలే ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తెచ్చిన విషయం విదితమే. భూభారతి బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలపడంతో ఇది చట్టరూపం దాల్చగా బుధవారం గెజిట్ విడుదలయింది. కొత్త చట్టం ప్రకారం పంట రుణాల కోసం బ్యాంకుల్లో పట్టాదార్ పాస్‌పుస్తకం–టైటిల్ డీడ్ సమర్పించాల్సిన అవసరం లేదు. ఎలక్ట్రానిక్ రికార్డులను పరిశీలించి, ఆ రికార్డుల్లో బ్యాంకులో పంట రుణం తీసుకున్నట్లు బ్యాంకర్లు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఎట్టిపరిస్థితుల్లోనూ బ్యాంకర్లు రైతుల నుంచి పట్టాదారు పాస్ పుస్తకాలను అడగొద్దు.

రైతులు పంట రుణం చెల్లిస్తే.. వెంటనే ఆ రికార్డులను నవీకరించాల్సి ఉంటుంది. వ్యవసాయేతర భూముల వివరాలతో పాటు అబాదీ భూముల కోసం ప్రత్యేకంగా పోర్టల్‌ను సిద్ధం చేయనున్నారు. ఇక రైతులు తీసుకున్న పంట రుణాలు కట్టకపోతే.. ఆ రుణం వసూలు కోసం జిల్లా కలెక్టర్‌ను సంప్రదించాల్సి ఉంటుంది. కొత్త చట్టం ప్రకారం.. రికార్డులను ఎలక్ట్రానిక్ రూపంలోనూ భద్రపరచనున్నారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తారు. ఇక కొత్త చట్టంలో అప్పీల్ వ్యవస్థను పునరుద్ధరించారు. తహసీల్దార్ నిర?యాన్ని 60 రోజుల్లోగా ఆర్డీవో, ఆర్డీవో నిర?యంపై కలెక్టర్‌కు అప్పీల్ చేసుకునే అవకాశం ఇచ్చారు. ప్రతీ కమతం సరిహద్దులను పక్కాగా కొలిచి.. ఆ హద్దులకు చెందిన వివరాలతో భూదార్ కార్డులు జారీ చేయనున్నారు. ఇక భూభారతి చట్టం అమలు కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంటుంది. నోటిఫై చేసిన రోజు నుంచి ఈ చట్టం అమల్లోకి రానుంది

## గురుకులం పిలుస్తోంది




విద్యాసంవత్సరం(2025–26)లో గురుకుల పాఠశాలల్లో చేపట్టే ప్రవేశాలకు ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణ చేపట్టింది. ఈ ఏడాది చేరికల్లో కొన్ని మార్పులు చేసింది. గతంలో ఆధార్ కార్డు, మొబైల్ నంబర్ ఉంటే దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేది. ఈ ఏడాది నుంచి కుల, ఆధాయ ధ్రువీకరణ పత్రాలను ముందే సమర్పించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. గతంలో ఐదో తరగతి ఒకసారి, ఆరునుంచి తొమ్మిదో తరగతుల్లో ప్రవేశాలకు మరోవిడత దరఖాస్తుల స్వీకరణ ఉండేది. అర్హత పరీక్షలు సైతం వేర్వేరు తేదీల్లో నిర్వహించేవారు. ఈ ఏడాది నుంచి ఐదు నుంచి తొమ్మిది తరగతులకు ఒకేసారి దరఖాస్తుల స్వీకరణ, అర్హత పరీక్ష నిర్వహించే ఏర్పాట్లు చేస్తోంది. ఉమ్మడి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగాల గురుకులాలు మొత్తం మహాత్మా జ్యోతిబాఫూలే 26, సాంఘిక సంక్షేమ 22, మైనార్టీ సంక్షేమ 14, గిరిజన సంక్షేమ 22 పాఠశాలలు ఉన్నాయి

# ఆ లెక్క తేలాలి

**సాగుకు యోగ్యం కాని భూములపై సర్వే**


**నేటి నుంచి 20 వరకు అధికారుల క్షేత్రస్థాయి పర్యటన**

**21 నుంచి 24 తేదీవరకు గ్రామసభల్లో వివరాల ప్రదర్శన**

**గామ, మండలస్థాయిలో ప్రత్యేక బృందాల ఏర్పాటు**

**భరోసా పథకంలో అనర్హులను గుర్తించే ప్రక్రియ షురూ**

హైదరాబాద్, రైతుభరోసా పథకంలో అనర్హులను గుర్తించే ప్రక్రియ గురువారం నుంచి షురూ కాబోతోంది. సాగుకు యోగ్యంకాని భూములను గుర్తించేందుకు అధికారుల బ ృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించనున్నాయి. గ్రామం, రైతులు, సర్వే నెంబర్లు, విస్తీర?ం వివరాలను రైతుభరోసా పోర్టల్‌లోని ఏవో(వ్యవసాయాధికారి) లాగిన్‌లో పొందుపరిచారు. ఈ వివరాల ఆధారంగా క్షేత్రస్థాయికి వెళ్లి సర్వే చేపట్టాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావటంతో నేటి నుంచి ప్రక్రియకు శ్రీకారం చుడుతున్నారు. క్షేత్ర స్థాయిలో అధికారుల బ ృందాలు ఈనెల 20 తేదీ వరకు పర్యటించనున్నాయి. గ్రామస్థాయిలో వ్యవసాయ విస్తరణాధికారి, గ్రామ పంచాయతీ కార్యదర్శి, డిప్యూటీ తహసీల్దారు స్థాయి అధికారులతో బ ృందాలు ఏర్పాటుచేశారు. అంటే.. వ్యవసాయశాఖ, పంచాయతీరాజ్, రెవెన్యూ... 3 శాఖల అధికారులు సంయుక్త సర్వే చేస్తారు. అలాగే, మండలస్థాయిలో 4నుంచి 5 ప్రత్యేక బ ృందాలు ఏర్పాటుచేశారు. ఈ బ ృందాలకు ఎంపీడీవో, తహసీల్దారు, మండల వ్యవసాయాధికారి, ఎంపీవో, అవసరమైతే డిప్యూటీ తహసీల్దారులు సారథ్యం వహిస్తారు.



**సర్వేలో గుర్తించేవి ఇవే!**


వ్యవసాయభూముల జాబితాలో ఉండి పంటలు సాగుచేయకుండా, స్థిరాస్తి వెంచర్లుగా మారిన భూములు, కొండలు, గుట్టలు, రాళ్లు, రప్పలు ఉన్న భూములు, ఇండ్లు, ఫంక్షన్ హాళ్లు, ఇతరత్రా వ్యాపార సముదాయాలు నిర్మించిన భూములు, పరిశ్రమలు, మైన్స్ ఏర్పాటుచేసిన భూములు, అభివ ృద్ధి పనులకోసం ప్రభుత్వం సేకరించిన భూములను ఐదు రోజుల పాటు జరిగే సర్వేలో గుర్తిస్తారు. 21- 24వ తేదీ దాకా గ్రామసభలు నిర్వహించి సర్వేలో సేకరించిన వివరాలను ప్రదర్శించి ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తారు. ఈనెల 26న రైతుభరోసాను ప్రారంభించనున్న నేపథ్యంలో 24, 25 తేదీల నాటికి అనర్హుల తుది జాబితా రూపొందిస్తారు. 24వ తేదీ ప్రభుత్వానికి సర్వే నివేదిక చేరుతుంది. ఆ వివరాలను క్రోడీకరించి 25వ తేదీకి తుది జాబితా సిద్ధం చేస్తారు

# యువతిని రక్షించబోయి హత్యకు గురయ్యాడా?!

**ఖమ్మంలో అదృశ్యమైన యువకుడి మృతి**

**సాగర్ కాలువలో మృతదేహం లభ్యం**

**మృతదేహంతో రోడ్డుపై కుటుంబసభ్యుల ధర్నా**



ఖమ్మం రూరల్, రెండు రోజుల క్రితం ఖమ్మంలో జరిగిన యువకుడి అద ృశ్యం ఘటన విషాదాంతమైంది. అతడి మ ృతదేహం మంగళవారం సాగర్ కాలువలో లభించింది. ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి పరిధిలోని రాజీవ్ గ ృహకల్ప ప్రాంతానికి చెందిన పందెపు హనుమంతరావు, మమత దంపతుల పెద్దకుమారుడు జ్ఞానసాయి హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. వారి చిన్న కుమారుడు సంజయ్‌కుమార్(22) కూడా అన్న దగ్గరే ఉండి చదువుకుంటున్నాడు. సంక్రాంతి పండుగ సందరరేగా సంజయ్ గత ఆదివారం ఖమ్మం వచ్చాడు. సోమవారం తెల్లవారుజామున అతడి అన్న కూడా వస్తుండడంతో తీసుకువచ్చేందుకు ఖమ్మం బస్టాండ్‌కు వెళుతున్నానని ఇంట్లో చెప్పి బైక్‌పై బయటికి వెళ్లాడు. కొంతసేపటి తరువాత తనను ఓ ఆటో ఢీకొట్టిందని తండ్రికి ఫోన్ చేసి చెప్పాడు. మరికొంత సమయానికి సాగర్ కాల్వకట్టపై ఆటోలో ఓ యువతిని చంపారని, తనను కూడా చంపుతున్నారని తన అన్న ఫోన్‌కు వాయిస్ మెసేజ్ పంపించాడు.

ఆ తరువాత అతడి ఫోన్ స్విచాఫ్ అయ్యింది. దీంతో కుటుంబసభ్యులు, కాలనీ యువకులు మున్నేరు, సాగర్ కాలువ కట్టపైకి వెళ్లి గాలించగా అతడి బైక్ కనిపించింది. అతడు మాత్రం కనిపించలేదు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. అతడి మ ృతదేహం మంగళవారం సాయంత్రం కొణిజర్ల మండలం తనికెళ్ల పరిధిలోని సాగర్ కాల్వ లాకుల వద్ద లభ్యమైంది. తమ కుమారుడిని గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేశారని, న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సంజయ్ కుటుంబసభ్యులు, కాలనీ వాసులు ఖమ్మం-వరంగల్ ప్రధాన రహదారిపై మ ృతదేహంతో ధర్నా నిర్వహించారు. కాగా సంజయ్ తన అన్న ఫోన్‌కు పంపించిన వాయిస్ మెసేజ్‌లో చెప్పినట్లుగా ఆటోలో యువతిని అపహరించినట్లుగాని, హత్య జరిగినట్లుగానీ ఆధారాలు లభించలేదని పోలీసులు తెలిపారు.

# హైకోర్టుకు మరో ఇద్దరు న్యాయమూర్తులు



**యడవల్లి లక్ష్మణరావు, హరిహరనాథ శర్మ పేర్లు**

**సిఫారసు చేసిన సుప్రీం కొలీజియం**

**తెలంగాణ హైకోర్టుకు నలుగురు కొత్త జడ్జీలు**

అమరావతి/న్యూఢిల్లీ, జనవరి 15 ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులుగా న్యాయాధికారులు అవధానం హరిహరనాథశర్మ, డాక్టర్ యడవల్లి లక్ష్మణరావును నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం కేంద్రానికి సిఫారసు చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేత ృత్వంలో ఈ నెల 11న జరిగిన సమావేశంలో ఈ నిర?యం తీసుకుంది. వీరి నియామకానికి సంబంధించి రాష్ట్రపతి ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉంది. హైకోర్టులో మొత్తం 37 మంది న్యాయమూర్తులు ఉండాల్సి ఉండగా.. ప్రస్తుతం 28 మంది ఉన్నారు. ప్రస్తుతం కొలీజియం సిఫారసు చేసిన ఇద్దరూ వస్తే ఆ సంఖ్య 30కి చేరుతుంది. ఇంకో ఏడు న్యాయమూర్తుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కాగా.. తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సుజోయ్ పాల్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించారు. ఈ నియామకాన్ని నోటిఫై చేస్తూ కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వులు జారీచేసింది. అలాగే ఆ రాష్ట్రంలో సీనియర్ న్యాయాధికారులు రేణుక యార, నందికొండ నర్సింగ్‌రావు, ఈ తిరుమలదేవి, బీఆర్ మధుసూదన్‌రావులను అక్కడి హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం కేంద్రానికి సిఫారసు చేసింది. వీరి నియామకాలకు రాష్ట్రపతి ఆమోదం లభించగానే పదవీప్రమాణం చేస్తారు.

**న్యాయవాదిగా.. జిల్లా జడ్జిగా..**

హరిహరనాథ శర్మ 1968 ఏప్రిల్ 16న జన్మించారు. ఆయన స్వస్థలం కర్నూలు. తల్లిదండ్రులు రామచంద్రయ్య, సుబ్బమ్మ. తండ్రి పురోహితుడు. కర్నూలు ఉస్మానియా కళాశాలలో బీఎస్సీ పూర్తి చేసిన హరిహరనాథశర్మ నెల్లూరు వీఆర్ లా కాలేజీలో న్యాయశాస్త్రం అభ్యసించారు. 1994లో న్యాయవాదిగా బార్ కౌన్సిల్‌లో ఎన్‌రోల్ అయ్యారు. కర్నూలు జిల్లా కోర్టులో ప్రాక్టీసు ప్రారంభించారు. సీనియర్ న్యాయవాది రామక ృషా?రావు వద్ద వ ృత్తి మెలకువలు నేర్చుకున్నారు. 1998లో సొంత ప్రాక్టీసు మొదలుపెట్టారు. 2007 అక్టోబరులో జిల్లా జడ్జిగా నియమితులయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వివిధ హోదాల్లో సేవలు అందించారు. 2017-18 నడుమ అనంతపురం జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి(పీడీజే)గా, 2020-22లో విశాఖ పీడీజేగా పనిచేశారు. 2022లో హైకోర్టు రిజిస్ట్రార్‌గా పనిచేశారు. 2023 నుంచి ఏపీ జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు.

**ఏయూ నుంచి పీహెచ్‌డీ..**

డాక్టర్ యడవల్లి లక్ష్మణరావు 1975 ఆగస్టు 3న జన్మించారు. ఆయన స్వగ్రామం ప్రకాశం జిల్లా కనిగిరి. తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు, పద్మావతి. ప్రా?థమిక విద్యను ప్రకాశం జిల్లాలో పూర్తి చేసిన ఆయన.. నెల్లూరు వీఆర్ లా కాలేజీలో న్యాయశాస్త్రం అభ్యసించారు. క్రిమినల్ లా, కంపెనీ లాలో బంగారు పతకాలు పొందారు. 2000లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. ఉమ్మడి ప్రకాశంజిల్లాతో పాటు నెల్లూరు, కావలిలో న్యాయవాదిగా ప్రాక్టీసు చేశారు. నాగార్జున విశ్వవిద్యాలయంలో పోస్టుగ్రాడ్యుయేషన్, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు. 2014లో జ్యుడీషియల్ సర్వీసులోకి వచ్చారు. మొదట ఏలూరు జిల్లా అదనపు జిల్లా జడ్జిగా పోస్టింగ్ తీసుకున్నారు. తర్వాత రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వివిధ హోదాల్లో సేవలు అందించారు. ఉమ్మడి క ృషా? జిల్లా పీడీజేగా పనిచేస్తూ 2021 సెప్టెంబరు 2న హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్)గా నియమితులయ్యారు. 2022 అక్టోబరు 22న రిజిస్ట్రార్ జనరల్‌గా నియమితులయ్యారు.

# పుప్పాలగూడలో జంట హత్యల కలకలం

**ఆలయ గుట్టపై వివాహిత, ఓ యువకుడి దారుణ హత్య**

**కత్తితో పొడిచి, తలపై బండరాళ్లతో మోది కిరాతకం**

**వివాహేతర సంబంధమే కారణమని అనుమానం**

**రంగారెడ్డి జిల్లాలో ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన**



నార్సింగ్/వనస్థలిపురం/రాయదుర్గం, జనవరి 15 రంగారెడ్డి జిల్లా పుప్పాలగూడ ప్రాంతంలో ఓ జంట దారుణ హత్య తీవ్ర కలకలం రేపింది. గుర్తు తెలియని వ్యక్తులు పుప్పాలగూడ పద్మనాభ స్వామి ఆలయం గుట్టపై ఓ వివాహిత, మరో యువకుడిని కిరాతకంగా చంపేశారు. కత్తితో పొడిచి, తలపై బండరాయితో మోది ప్రాణాలు తీశారు. సంక్రాంతి రోజున గాలి పటాలు ఎగరేసేందుకు గుట్ట మీదకు వచ్చిన స్థానికులు మ ృతదేహాలను చూడడంతో ఈ దారుణం వెలుగు చూసింది. వనస్థలిపురానికి చెందిన బిందు(30), నానక్‌రాంగూడకు చెందిన అంకిత్ సాకేత్(25)ను మ ృతులుగా గుర్తించిన పోలీసులు వివాహేతర సంబంధమే హత్యలకు కారణమని అనుమానిస్తున్నారు. రాజేంద్రనగర్ పోలీసుల కథనం ప్రకారం.. ఛత్తీసగఢ్‌కు చెందిన బిందు.. తన భర్త, ముగ్గురు పిల్లలతో కలిసి వనస్థలిపురంలో నివాసముండేది. బిందు ఓ ఐటీ కంపెనీలో చిన్న ఉద్యోగి కాగా ఆమె భర్త కూలి పనులకు వెళుతుంటారు. ఇక, మధ్యప్రదేశ్‌కు చెందిన సాకేత్ నానక్‌రాంగూడాలో నివాసముంటూ ఓ ఐటీ కంపెనీ హౌస్ కీపింగ్ విభాగంలో పని చేసేవాడు. ఈ క్రమంలో వీరి మధ్య ఏర్పడిన పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. అయితే, జనవరి 3న ఇంటి నుంచి వెళ్లిన బిందు తిరిగి రాలేదు. దీనిపై బిందు భర్త జనవరి 4న వనస్థలిపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇక, 11వ తేదీ నుంచి సాకేత్ కనిపించడం లేదని అతని కుటుంబసభ్యులు 12వ తేదీన గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే, పుప్పాలగూడ పద్మనాభ స్వామి ఆలయ గుట్టపై వీరిద్దరూ మ ృతదేహాలై కనిపించారు. ఎవరో వీరిని కత్తితో పొడిచి తలపై బండరాయితో మోది హత్య చేశారు. బిందు శరీరంపై సగం దుస్తులు మాత్రమే ఉండడంతో హత్యాచారం జరిగిందనే అనుమానం ఉంది. ఘటనా స్థలిలో ఆధారాలు సేకరించిన పోలీసులు దర్యాప్తు చేపట్టి మ ృతుల వివరాలను సేకరించారు. బిందు, సాకేత్ కలిసి ద్విచక్రవాహనంపై ఘటనాస్థలికి వచ్చిన ద ృశ్యాలను సీసీ ఫుటేజీల్లో గుర్తించారు. బిందుకు మరో వ్యక్తితో కూడా వివాహేతర సంబంధం ఉందని విచారణలో తెలియడంతో .. ఆ వ్యక్తి ఏమైనా దారుణానికి పాల్పడ్డాడా ? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఆ మూడో వ్యక్తి కోసం గాలిస్తున్నారు

# ఎన్టీఆర్ నా జీవితంలో అంతర్భాగం

**షరీఫ్‌ను సత్కరిస్తున్న సభలో అమరావతి జేఏసీ కన్వీనర్ సుధాకర్, అమరావతి మహిళా రైతులు**

**మైనార్టీ వ్యవహారాల సలహాదారు మహ్మద్ షరీఫ్**

**అనంతవరంలో ఎన్టీఆర్ కళాపరిషత్ నాటిక పోటీలు ప్రారంభం**

యద్దనపూడి, (మార్టూరు) జనవరి 15 ఎన్టీఆర్ నా జీవితంలో అంతరాగేమని ఆ మహానుభావునితో రాజకీయంగా కలిసి పనిచేయడం నా అద ృష్టం.. పైసా ఖర్చు చేయకుండా టీడీపీ నాకు పెద్ద పదవులు ఇచ్చిందని అదీ ఆ పార్టీ గొప్పతనమని రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల సలహాదారులు జనాబ్ మహమ్మద్ షరీఫ్ గుర్తుకు తెచ్చుకున్నారు. యద్దనపూడి మండలం అనంతవరం గ్రామంలో బుధవారం రాత్రి ఎన్టీఆర్ కళాపరిషత్ త ృతీయ ఉభయ తెలుగురాష్ట్రాల నాటిక పోటీలను జనాబ్ మహమ్మద్ షరీఫ్ ప్రారంభించారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సభకు కళాపరిషత్ అధ్యక్షుడు గుదే పాండురంగారావు అధ్యక్షత వహించారు. అతిథులుగా జేఏసీ కన్వీనర్ పువ్వాడ సుధాకర్, మారెళ్ల వంశీ పాల్గొన్నారు. ఈ సభలో షరీఫను కళాపరిషత్ సభ్యులు ఆధ్వర్యంలో మారెళ్లవంశీ శాలువా కప్పి సత్కరించారు. అమరావతి మహిళా రైతులు, పువ్వాడ సుధాకర్, కందిమళ్ల సాంబశివరావుతో పాటు పలువురు గ్రామస్థులు షరీఫను సత్కరించారు. తరువాత షరీఫ్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా తెలుగుజాతి గౌరవాన్ని,ఔన్నత్యాన్ని,ప్రతిష్టను చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు.



**ఆకట్టుకున్న నాటికలు**

ఎన్టీఆర్ కళాపరిషత్ నాటికపోటీలలో తొలుత విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ వారిచే స్వేఛ్ఛ నాటికను ప్రదర్శించారు. వ్యక్తుల జీవితాలలో వారి జీవనవిధానాలలో స్వేఛ్ఛ అనేది నిర?యాత్మక నియంత్రణ, సంరక్షణతో కూడుకున్న స్వఛ్ఛతేగా ఉండాలని, మితిమీరిన స్వేఛ్ఛ తెగిన గాలిపటం లాంటిదనే సందేశంతో ప్రదర్శించిన స్వేఛ్ఛ నాటిక ప్రేక్షకులను ఆకట్టుకున్నది. తరువాత న్యూస్టార్ మోడరన్ థియేటర్ ఆర్ట్స్ విజయవాడ వారు ప్రదర్శించిన ఐ ఏట్ ఇండి యా నాటిక ప్రేక్షకులను ఆలోచింపచేసింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడుదశాబ్దాలు అయినా పేదవారు పేదగానే ఉన్నారని, రాజకీయనాయకులు మాత్రమే ధనవంతులుగా ఎదిగారనే, కడుపుమండిన పేదవారు ఆలోచనాధోరణిని ఇతివ ృత్తంగా నాటికను ప్రదర్శించారు. చివరగా శ్రీసద్గురు కళాసమితి గుంటూరు వారు కమనీయం నాటికను ప్రదర్శించారు. కళాకారుడు తన వారసత్వాన్ని మరో కళాకారునికి అందిస్తున్నట్లే, కళా హ ృదయులు కూడా తమ కళాభిమానాన్ని భావితరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో నా టిక ప్రదర్శన సాగింది. కళారూపాలు ప్రదర్శించే చోటికే ప్రేక్షకులు రావాలనే సందేశంతో నాటిక ముగుస్తుంది. గు రువారం నాటిక ప్రదర్శ కొనసాగనుంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com